

నేటి దినపత్రిక
# సూర్య
www. suryaa.com

అనంతపురం
శ్రీ సత్యసాయి

శుక్రవారం , 15 ఆగస్టు 2025
పేజీలు 16







## పలుగు, పార పట్టే ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందింది..

ఏ రైతుని చూసినా సంతోషమే కనిపిస్తోంది..

రామగిరి మండల కేంద్రంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ

వందలాదిగా పాల్గొన్న రైతులు..

చిరుజల్లుల మధ్యనే సాగిన ప్రదర్శన..

పులివెందుల ఫలితాలు చూసి పులి..

పిల్లి అయినట్టుందన్న సునీత..



**రామగిరి మేజర్ న్యూస్:** పలుగు , పార పట్టి కష్టపడి పొలంలో పని చేసే ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం అందిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలుపై హర్షం వ్యక్తం చేస్తూ రాప్తాడు నియోజకవర్గం

03



## నేడే రామసాగరం గ్రామంలో ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట

బెలుగుప్ప,మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున ఎల్లమ్మ దేవత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజల ఆధ్వర్యం లో నిర్వహించడం జరుగుతుందని, కావున పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్ర కాగలరని కోరుకుంటున్నామన్నారు.















అభివృద్ధి చెందుతున్న నగరాల్లో

## సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకం.

జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.

02

# నేడు రెపరెపలాడనున్న ముువ్వన్నెల జెండా...



కూడేరు మేజర్ న్యూస్: భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 78 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నేడు కూడేరు మండల వ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరగనున్నాయి. గురువారం కూడేరు మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు పాఠశాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడనుంది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థల్లో విద్యార్థులు ఉపాధ్యాయుల, అధికారుల ఆధ్వర్యంలో ఉదయం 8.30 నిమిషాలకు జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, నీటిపారుదల శాఖ, పోలీస్ స్టేషన్, పంచాయతీ కార్యాలయం, పశువైద్యశాల, ప్రాథమిక ఆరోగ్య శాల, గ్రంథాలయం, విద్యాశాఖ, సచివాలయాలు, ఆర్డిటి, తదితర ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో వేడుకలు జరగనున్నాయి. ఈ సందర్భంగా అధికారులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఈ వేడుకల్లో ప్రజలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దేశభక్తిని చాటి చెప్పే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.

## విద్యతో పాటు క్రీడలు కూడా ఉత్తమమైనవే

- కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు



కనేకల్, మేజర్ న్యూస్ : కనేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా విద్యార్థుల యొక్క క్రీడా సామర్థ్యాన్ని మరియు బుద్ధి కుశలతను పెంపొందించే ఉద్దేశంతో కళాశాల విద్యార్థులకు కబడ్డీ, కోకో, వాలీబాల్ పోటీలను కళాశాల ప్రాంగణం నందు నిర్వహించారు. పోటీలో విజేతులైన వారికి ఆగస్ట్ 15న బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కూడా కేవలం విద్యాభ్యాసమే కాకుండా క్రీడా సంబంధిత వాటిలో కూడా నైపుణ్యం కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

కంబదూరు, మేజర్ న్యూస్ : కంబదూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయ కులు పార్టీ కార్యాల యంలో బానసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఇటీవల జరిగిన జడ్పిటిసి ఎన్నికల్లో



పులివెందుల జడ్పిటిసి స్థానం తెలుగుదేశం పార్టీ కైవసం కావడంతో కంబదూరు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి సంబరాలు జరుపుకున్నారు. తొలుత దివంగత నేత ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం టపాసులు కాలుస్తూ ఎన్టీఆర్ సర్కిల్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ర్యాలీగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు రఫీ, డిష్ శ్రీను, విజి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పులివెందుల ప్రాంతంలో అరాచకాలతో ఎన్నికలు ఏర్పాటు చేసిన వైయస్ జగన్ కుటుంబానికి పులివెందుల ప్రజలు స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించుకుని వైఎస్ కుటుంబానికి ప్రజలే బుద్ధి చెప్పారన్నారు. వై నాట్ వైసిపి అనే నినాదాన్ని ప్రజలు తిప్పి కొట్టి తెలుగుదేశం జెడ్పిటిసి అభ్యర్థికి 6000 ఓట్ల పైచిలుకుతో గెలిపించారన్నారు. వైఎస్ఆర్ కుటుంబం గత 30 సంవత్సరాల నుండి ప్రజల వారి ఓటు హక్కును వినియోగించుకోకుండా దౌర్జన్యాలకు పాల్పడి 30 సంవత్సరాలు ఏకధాటిగా అధికారంలో ఉండడంతో ప్రజలకు విసుగు చెంది స్వచ్ఛందంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. పులివెందుల ప్రజలు తెలుగుదేశానికి పట్టం కట్టడం ఈ విజయం పులివెందుల ప్రజానీకానిదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో చెక్ పోస్ట్ రవి కుమారు, రెండో వార్డ్ మెంబర్ వెంకటేష్, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిన ఉప ఎన్నికల్లో పులివెందుల ప్రజలదే విజయం

### ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కడప జిల్లాలో జగన్మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో జరిగిన ఉప ఎన్నికల్లో ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరిగాయి. కాబట్టి ఈ విజయం పులివెందుల ప్రజలదేనని రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా కనేకల్ మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ అడుగడుగున అరాచకాలు సృష్టిస్తూ ఎన్నికల సమయంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ వైసీపీ నాయకులు ఏలుతూ వస్తున్నారు. తొలిసారిగా పులివెందులలో స్వేక్షాయుతంగా జరిగిన ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. పులివెందులలో ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే ఎలా ఉంటుంది అనేదానికి ఈ ఎన్నికల ఫలితాలే నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రాతనిత్యం మొహిస్తున్న పులివెందుల జడ్పిటిసి వైసిపి అభ్యర్థికి డిపాజిట్ కూడా కోల్పోయాడు అన్నారు. అంటే జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై పులివెందులలో ఎంత వ్యతిరేకత ఉందో తెలుస్తుంది కడప జిల్లాలో టిడిపి ఎంత బలంగా ఉందో ఈ రెండు ఉప ఎన్నికలే నిదర్శనం అన్నారు. వైసీపీ హేతర నేతల నామినేషన్లు వేసే పరిస్థితిలే ఆనాడు జగన్మోహన్ రెడ్డి పాలనలో లేవన్నారు. ఓటరు తమ అభిప్రాయాన్ని స్లిప్పుల రూపంలో విజయం చేకూరింది అన్నారు. ఇది ముమ్మాటికీ పులివెందుల ప్రజల విజయమే అన్నారు. ఒక నియంత ప్రాతనిద్యం వహిస్తున్న నియోజకవర్గంలో టిడిపి నాయకత్వం గట్టిగా నిలబడి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి గెలవడం అభినందనీయం అన్నారు. ఏడాది ఎన్డీఏ పాలనకు పులివెందుల ప్రజల ఇచ్చిన ఫలితం అన్నారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, మాజీ చైర్మన్ ఎస్కె మల్లికార్జున, క్లస్టర్ ఇన్చార్జ్ ఆనందరాజులు, సొసైటీ బ్యాంక్ అధ్యక్షులు నాగార్జున, ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ గుప్తా, చెరువు సంఘం అధ్యక్షులు బిటి రమేష్, కన్వీనర్ లాలెప్ప, మాజీ కన్వీనర్ సుదర్శన్, చాందు భాష, హనుమాపురం సర్పంచ్ జయరామ్ చౌదరి, శరభన్న గౌడ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకం.

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ.



అనంతపురం కలెక్టరేట్ మేజర్ న్యూస్ : జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు అహుడా సెక్రటరీ రామకృష్ణ రెడ్డి తో కలిసి అనంతపురం మరియు హిందూపురం పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాలలో జరుగుతున్న అభివృద్ధి, మరియు మాస్టర్ ప్లాన్,లేఔట్లు రిజిస్ట్రేషన్ స్కీమ్ (యల్ ఆర్ ఎస్) సంబంధించి సంభందిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇన్చార్జి కలెక్టర్ మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సమగ్ర అభివృద్ధి జరగాలంటే మాస్టర్ ప్లాన్ కీలకమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వము మెట్రోపాలిటన్ ప్రాంతాలు మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ రూల్స్, 2018 నిబంధనల ప్రకారం అనంతపురము-హిందూపురము అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (అహుడా) పరిధిలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం మరియు గుత్తి పురపాలక సంఘం పరిధి యొక్క డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్లను రూపకల్పన చేయబడిదని దీని పై ప్రజా అభిప్రాయాల సేకరణ,పూర్తి అవగాహన కలిగించాలన్నారు. మాస్టర్ ప్లాన్ అనేది పట్టణాభివృద్ధికి దిశానిర్దేశం కల్పించే ప్రధాన పథకపత్రం. ఇది నివాస, పారిశ్రామిక, వాణిజ్య, మౌలిక, వినోద రంగాలలో అభివృద్ధి పథకాలను రూపొందిస్తూ, నగరానికి దీర్ఘకాలిక వ్యూహాన్ని నిర్ధేశిస్తుందని, భూవినియోగం, రవాణా, రహదారి విస్తరణ, మౌలిక సదుపాయాల ప్రణాళిక, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలను కలిగి ఉండి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నగర రూపకల్పనకు దోహదపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని పట్టణాల పరిధిలో ప్రణాళిక బద్ధంగా సరసమైన ధరలకు టైటిల్ తో కూడిన రెసిడెన్షియల్ ప్లాట్లు అందుబాటులో ఉన్నాయని, అందులో మౌలిక సదుపాయాల కల్పనలో నాణ్యత ప్రమాణాలను పాటించాలన్నారు. ప్రభుత్వం ఇటీవల అనధికార లేఔట్లు మరియు ప్లాట్ల నియంత్రణ పథకం (LRS-2020) స్కీం క్రింద 2025 జూన్ 30 కంటే ముందు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారు మీ అనధికార లేఔట్లు, ప్లాట్లను 90 దినములలో తప్పక ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోని క్రమబద్దేకరణ చేసుకోవాలన్నారు. స్థల యజమానులకు ఉపశమనంగా ఓపెన్ స్పేస్ చార్జీలపై 50% సడలింపు వర్తించును. మరియు ఈ నియమాల ప్రకటన తేదీ నుండి 45 రోజుల్లో చెల్లిస్తే పెనాల్టీ చార్జీలపై 10% రాయితీ, 90 రోజుల్లో చెల్లిస్తే 5% రాయితీ వర్తింస్తోందని తెలిపారు.

### ఈ పంట నమోదు పకడ్బందీగా

# పారదర్శకంగా చేపట్టాలి

### ఏడిఏ సత్యనారాయణ



విడపనకల్, మేజర్ న్యూస్ : ఖరీఫ్ లో భాగంగా రైతులు సాగుచేసిన పలు రకాల పంటల వివరాలను పకడ్బందీగా, పారదర్శకం గా ఈ పంటలో నమోదు చేసి, వీలైనంత త్వరలో పూర్తి చేయాలని ఏడిఏ సత్యనారాయణ తెలిపారు. గురువారం విడపనకల్లు మండల వ్యవసాయ కార్యాలయంలో ఏవో హెచ్. పెన్నయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ సిబ్బందికి సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు ముఖ్య అతిథిగా హాజరైన ఏ డి ఏ సత్యనారాయణ రైతు సేవ కేంద్రం సిబ్బందికి అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చారు. ప్రతి కౌలు రైతుకు కౌలు రైతు గుర్తింపు కార్డు మంజూరు చేయాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద పెట్టుబడి రాయితీ అందని రైతులు తమ వినతిని రైతు సేవ కేంద్రాల్లో, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఇచ్చే విధంగా వారికి తెలపాలన్నారు. ఈ కేవైసీ పెండింగ్ ఉన్న రైతులు, బ్యాంక్ నందు అకౌంట్ కు ఆధార్ లింకు ఎన్ పి సి ఐ చేయించుకోవాలని సూచించారు. ఈ పంట నమోదు కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, వేగవంతం చేయాలని వ్యవసాయ సిబ్బందికి చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి కైలాష్, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీసీ పై ఎస్పీడీకి ఫిర్యాదు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :

బోధనేతల ఉద్యోగులపై దురుసుగా ప్రవర్తిస్తున్న సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ శైలజ పై చర్యలు తీసుకోవాలని గురువారము విజయవాడలో సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు ను విద్యాశాఖ మినిస్ట్రియల్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు బండార శ్యాం కుమార్, ప్రధాన కార్యదర్శి లోకేశ్వర్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు చక్రధర్, రాష్ట్ర నాయకులు శివశంకర్ రెడ్డి కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కార్యాలయంలో పనిచేస్తున్న బోధ నేతల ఉద్యోగుల పట్ల చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారన్నారు. అంతేకాకుండా రెండు పదాలను ఉపయోగి స్తున్నారన్నారు. ఆమె ఏపీసీగా జనవరి 17వ తేదీన జాయిన్ అయిన తర్వాత సెక్టోరియల్స్, అసిస్టెంట్ సెక్టోరియల్స్ పోస్టులు భర్తీ చేయలేదని, బోధనేతర ఉద్యోగులపై మొత్తం భారాన్ని మోపారని, నోట్ ఫైల్, మునుపటి ఉత్తర, ప్రత్యుత్తరాలు లేకుండా ఫైళ్లను ప్రాసెస్ చేయమని బోధనేతర ఉద్యోగులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. ఏపీసీ తన లోపాలను కప్పిపుచ్చుకోవడానికి బోధనేతర ఉద్యోగులను మాతృశాఖకు సరెండర్ చేయడం ద్వారా తన నిరంకుశను ప్రదర్శిస్తోందన్నారు. ఏపీసీ పదవీకాలం (7 నెలలు) లో సూపరింటెండెంట్ ఇక్బాల్ అహ్మద్, సీనియర్ అసిస్టెంట్లు హాజీవలీ, మధుసూదనరావు, షబీనా జూనియర్ అసిస్టెంట్ బాల కుల్లాయప్ప లను మాతృశాఖకు సరెండర్ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా డీపీసీ ముందస్తు అనుమతి లేకుండా కేజీబీవీలలో భర్తీ చేయని ఖాళీలను భర్తీ చేస్తోందని, ఏపీసీ చాలా అహంకారంగా ప్రవర్తిస్తోందని , బోధనేతర ఉద్యోగులు, ఇతర సిబ్బంది పట్ల ఏపీసీ ప్రవర్తనపై, ప్రభుత్వ పథకాలు/కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడం కోసం ఏపీసీకి తగిన ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఇందుకు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ స్పందిస్తూ..... మీ సమస్యలు పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని ఇచ్చారని నాయకులు తెలిపారు.

# పలుగు, పార పట్టే ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ అందింది..

▸▸ మొదటి పేజీ తరువాయి

రామగిరి మండల కేంద్రంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న రైతులు ట్రాక్టర్లతో తరలి వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. రామగిరి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ఈ ప్రదర్శన సాగింది. ఎమ్మెల్యే సునీత ట్రాక్టర్ ఎక్కి డ్రైవింగ్ చేసి .. ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. చిరుజల్లులు వస్తున్నా కూడా ఈ ప్రదర్శన ఎంతో ఉత్సాహంగా సాగింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 52వేల మంది రైతులకు అన్నదాత సుఖీభవ అందిందన్నారు.సూపర్ సిక్స్ పథకాలన్నీ ఇప్పటికే అమలవుతున్నాయన్నారు. స్వాతంత్రదినోత్సవం సందర్భంగా మహిళలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అనే కానుకను అందజేస్తున్నారన్నారు. రాష్ట్రంలో రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల వారు సంతోషంగా కనిపిస్తున్నారని ఎమ్మెల్యే సునీత అన్నారు..

**పులివెందుల పులి.. పిల్లి అయ్యింది..**



పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల ఫలితాలతో అక్కడ పులి అని చెప్పుకుని జగన్ రెడ్డి పిల్లిలా మారారని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపుపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలా ఉంటాయో పులివెందుల ప్రజలు చూశారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, టిడిపి యువ నాయకుడు శ్రీధర్ నాయుడు, మాజీ ఎంపీపీ పరందామయాదవ్, గుర్రం శ్రీనివాసులు, నగేష్ నాయుడు, చిత్తరంజన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ముత్యాలు, పేపర్ శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలి

బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



విడపనకల్, మేజర్ న్యూస్ : భారతదేశ ఔన్నత్యాన్ని, సమైక్యతను ప్రపంచానికి చాటి చెప్పి, దేశ ప్రజల్లో దేశభక్తిని రగిలించడానికి కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలని బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విడపనకల్లు మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బిజెపి నాయకులు కాపు రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు జాతీయ జెండాలతో భారీ ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బి. నిరంజన్, కె. దేవేంద్రప్ప, ఎం అశోక్ చక్రవర్తి, కె కిష్టప్ప, బిజెపి నాయకులు, కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు పూర్తి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బెలుగుప్ప మండలంలో ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయంలో శుక్రవారం జరుగు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయిని, శుక్రవారం ఉదయం 8:30 స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని జెండా వందనము కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమానికి పుర ప్రముఖులు, ప్రజలు హాజరు కావాలి అని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. బెలుగుప్ప స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ర్యాలీ చేపట్టుతున్నారని, ర్యాలీ అనంతరం పాఠశాలలో విద్యార్థులచే మార్చ్ పాస్ట్ మరియు సాంస్కృతి కార్యక్రమంలు నిర్వహిస్తున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటప్రసాద్ తెలిపారు. పాఠశాలలో జరిగే కార్యక్రమాలకు గ్రామ ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా వేదికలో పంద్రాగష్టు వేడుకలకు హాజరుకండి

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజావేదికలో శుక్రవారం ఉదయం 8.30గంటలకు నిర్వహిస్తున్నారు. కావున నియోజకవర్గంలోని టీడీపీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు హాజరై వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

## ఉరవకొండలో తిరంగా ర్యాలీ



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బిజెపి నాయకులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్ర రెడ్డి, స్థానిక బిజెపి నాయకులతో కలిసి పట్టణంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. గురువారం స్థానిక జూనియర్ కళాశాల నుంచి గడియార స్తంభం వరకు జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ చేపట్టారు. అక్కడ భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జాతీయ సమైక్యతను చాటి చెప్పి ఇంటింటా జాతీయ జెండా ఎగరవేయాలని మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ షాషావలి, బిజెపి జిల్లా మహిళా మోర్చా నాయకురాలు దగ్గుపాటి సౌభాగ్య, మాదినేని లక్ష్మీనారాయణ, దగ్గుపాటి శ్రీరామ్, జెట్టి గోపాల్, హరి ప్రసాద్ చౌదరి, బెస్త రామాంజనేయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న నీటి సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులు




కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడుతో కుందుర్పి, శెట్టూరు, కంబదూర్ సాగునీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా సాగునీటి సంఘాల యొక్క ప్రాముఖ్యత, ఈ సంఘాల నుండి చెరువుల అభిరుద్దిని ఎలా చేసుకోవాలి, అలాగే భూగర్భ జలాలు పెంచడానికి మీకూ అదనపు బాధ్యతలు ఇస్తున్నామని వివరించారు. కాగా ఇంకా కొద్దిరోజుల నుండి భారీ వర్షాలు పడుతున్నందున చెరువులోకి భారీగా నీళ్లు వచ్చి తెగిపోయే అవకాశాలు ఎక్కవగా ఉన్నందున దానికి ప్రత్యామ్నాయంగా ఏమి చేయాలో తెలియజేశారు.

## ప్రతి ఇంటి పైన భారతమాత జెండా ఎగర వేయాలి - బిజెపి ఇన్చార్జ్ అరుణమ్మ



కనేకల్లు, మేజర్ న్యూస్ : భారతమాత తల్లి కోసం ప్రతి ఇంటిపైన జెండా ఎగరవేయాలని భారత జనతా పార్టీ మండల ఇన్చార్జి అరుణమ్మ అన్నారు. కనేకల్ మండల పరిధిలోని మాల్యం గ్రామంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్ పిలుపుమేరకు గురువారం రోజు హర్ ఘర్ తిరంగా ర్యాలీ మాల్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హర్ ఘర్ తిరంగా కనేకల్ మండల ఇన్చార్జ్ అరుణమ్మ మాల్యం విజయకుమార్, రాచప్ప మాజీ మండల అధ్యక్షుడు మల్లయ్య చౌదరి, మాల్యం జడ్పీ స్కూల్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి మాల్యం బస్టాండ్ దగ్గర మానహారంగా నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో పాఠశాల విద్యార్థులు అందరూ కలిసి భారతమాతకు జేజేలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అధిక ధరలకు యూరియా అమ్మితే చర్యలు

మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య



విడపనకల్, మేజర్ న్యూస్ : ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే యూరియా అమ్మాలని, అలా కాకుండా కృత్రిమ కొరత సృష్టించి రైతులకు యూరియాను అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య ఎరువుల దుకాణదారులను హెచ్చరించారు. మండలంలోని పలు ఎరువుల దుకాణాలను ఏవో హెచ్. పెన్నయ్య గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కోరమాండల్, లక్ష్మీ దొడ్డ బసవేశ్వర అమృత ఏజెన్సీస్, జువారి ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. దుకాణాల్లో యూరియా నిల్వలను పరిశీలించారు. మండలంలో దాదాపు 36 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియా మాత్రమే విక్రయించాలని, అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవని, ప్రభుత్వ ధరలకే యూరియా అమ్మాలని ఏవో సూచించారు. ఈ కార్యక్రమంలో దుకాణాల యజమానులు రామాంజనేయులు, వన్నూరు స్వామి, మనోహర తదితరులు పాల్గొన్నారు.

## జ్వరంతో బాధపడుతూ విద్యార్థిని మృతి



యాడికి, మేజర్ న్యూస్ : మండల కేంద్రం ప్రైవేటు పాఠశాల విజన్ ఏడవ తరగతి చదువుతున్న వి చైత్ర లలన జ్వరంతో భాద పడుతూ బుధవారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. లక్ష్మి జయరాముడు దంపతులకు నలుగురు సంతానం కాగా అందులో చైత్ర పెద్ద కూతురు. విద్యార్థిని మృతి పట్ల పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయ సిబ్బంది సంతాపం తెలిపారు.

## పంచాయతీ నిధుల దుర్వినియోగం పై విచారణ జరపండి

సర్పంచ్ పండు అనురాధ



యాడికి, మేజర్ న్యూస్ : యాడికి గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం అవకతవకలు దీనికి సంబంధించి పలు పత్రికలలో కథనాలు రావడంతో, సర్పంచ్ పండు అనురాధ గురువారం అనంతపురం పంచాయతీ జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించి విచారణ చేపట్టాలని కోరారు. యాడికి గ్రామ పంచాయతీకి సంబంధించిన 15వ ఆర్థిక సంఘం నిధులు దుర్వినియోగం అయ్యాయనీ, వీటిపై గ్రామస్తులు కొందరు జిల్లా పిజిఆర్ఎస్ లో ఫిర్యాదు చేయడం, పలు పత్రికల్లో కథనాలు రావడం కూడా జరిగిందనీ, సర్పంచ్ ప్రమేయం లేకుండా జరిగిన ఈ అవకతవకల పైన, నిధుల దుర్వినియోగం పైన సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సర్పంచ్ పండు అనురాధ కోరారు. క్షేత్రస్థాయిలో జరిగిన పనులను, నిధుల ఖర్చును, అధికారుల పాత్రను సమగ్రంగా పరిశీలించి సాధ్యమైనంత త్వరగా వాస్తవాలను వెలికి తీయవలసిందిగా, ప్రత్యేక విచారణ అధికారిని నియమించి నిజా నిజాలను వెల్లడి చేయవలసిందిగా ఆమె వేడుకున్నారు. పంచాయతీ నిర్వహణ గాడిన పెట్టేలా చర్యలు తీసుకోవాల్సిందిగా సర్పంచి పండు అనురాధ కోరారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడులు

**తలుపుల, మేజర్ న్యూస్ :** తలుపుల మండలం మైరాడ గ్రామం లో పేకాట ఆడుతున్న స్థావరంపై ఎస్ఐ నరసింహుడు సిబ్బందితో వెళ్లి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 4 మందిని అరెస్టు చేయడంతో పాటు రూ,7,100 నగదు స్వాధీనం చేసుకు న్నట్లు ఎస్సై నరసింహుడు తెలిపారు. జూదరులపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

**పాస్ పోర్ట్ పోయినది**

అనిల్ కుమార్ s/o మురళీధర్ డోర్ నెంబర్ 12బి3బి550 జీసస్ నగర్ అనంతపూర్.పాస్ పోర్ట్ NO V0878359 విద్యుత్ నగర్ సర్కిల్ యందు పోగొట్టుకున్నాను దొరికిన వారు mobile no కు 9059167611 లేదా టూ టౌన్ పోలీస్ స్టేషన్ అనంతపురంలో గాని అప్పగించగలరు

## కుందుర్పిలో 55 అడుగుల జాతీయ పతాకం




కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన కుందుర్పిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు 55 అడుగుల జాతీయ పతాకాన్ని గ్రామపురి వీధుల గుండా గురువారం ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గోపీచంద్, సీనియర్ ఉపాధ్యాయులు కె.కృష్ణమూర్తి, ఆర్ సుబ్బ, రామప్ప, ఎ హనుమంతప్ప, హనుమంతరాయుడు, పెన్నోబలేష్, వీరేష్, మహేష్ దామోదర్, అనిల్ కుమార్, నాగవేణి, గీత రాణి, అరుణ, సుదామని, నాగేంద్రబాబు, రోచనా పాణి, చంద్రశేఖర్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థికి పూర్వపు విద్యార్థి ప్రోత్సహ బహుమతి



కుందుర్పి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అప్పులేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2025 ఏప్రిల్ లో జరిగిన పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని శిరీషకు అదే పాఠశాలలో చదువుకున్న పూర్వపు విద్యార్థి ప్రస్తుతం జర్నలిస్ట్ బొమ్మలింగ నగదుతో పాటు నిఘంటువు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిసి తిమ్మప్పకు అందజేశారు. తన బహుమతిని ఉత్తమ ప్రతిభ కనబరిచిన శిరీషా కు 79వ గణతంత్ర వేడుక కార్యక్రమంలో అందజేయాలని కోరారు.





























## జాతీయ సమైక్యతను పెంపొందించుకోవాలి

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాల కళాశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం గురువారం కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి ఆధ్వ ర్యంలో విద్యార్థులచే ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్‌ఎవి.ప్రసాద్ ప్రసంగిస్తూ దేశ ప్రజలలో జాతీయ సమైక్యతను పెంపొందించుట కోసం దేశ ప్రధాని మోదీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జాతీయ జెండా గొప్ప తనాన్ని విద్యార్థులకు తెలిపారు. జాతీయ నాయకులు మహాత్మా గాంధీ, నెహ్రూ, గంగాధర తిలక్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, జాన్సీ లక్ష్మీ బాయ్, గోపాల కృష్ణ గోఖలే, భగత్ సింగ్ వంటి జాతీయ నాయకులకు నివాళులు అర్పించి వందే మాతరం నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో.శ్రీనాథ్, ఎన్ఎస్ఎస్ పీఓ జి.ఆనంద్ బాబు, వాలంటీర్లు, కృతిక, షర్మిల, మల్లీశ్వరి, గౌతమీ, స్వాతి, నవిత,భవానీశంకర్ ,విష్ణు పాల్గొన్నారు.

## దేవుని కృపకు పాత్రులు కండి

నల్లచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక గీతా మందిరంలో శనివారం జరగ బోయే శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో ప్రతి ఒక్క రూ పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు దాదెం వెంకటశివారెడ్డి అన్నారు. శనివారం రోజు నిర్వహించే వేడుకలకు ముఖ్య అతిథిగా కదిరి ఎమ్మె ల్యే కందికుంట వెంకట ప్రసాద్ విచ్చేస్తున్నారని, భక్తిశ్రద్ధలతో నిర్వహించే వేడుకల లో ప్రతి ఒక్కరూ పాల్గొని తీర్థ ప్రసా దాలు స్వీకరించా లన్నారు. బూచిపల్లి నరసింహారెడ్డి, వెంకటరమణ, కొండప్ప, డివి నాగార్జున పాల్గొన్నారు.



# రోగులకు వైద్య సేవలు అందించకపోతే చర్యలు తప్పవు

**వైద్యులకు, సిబ్బందికి ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరిక**



**చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్** రో గులకు సరైన వైద్యం అందించకపోతే.. చర్యలు తప్పవని రాప్తా డు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ లోని పరిణామాలపై ఆమె సీరియస్ అయ్యారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ గెస్ట్ హౌస్ లో వైద్యులతో సమావేశం నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ఉన్న అస్తవ్యస్త పరిస్థితుల గురించి ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వం హయాంలో కోట్లు నిధులతో ఆసుపత్రి నిర్మించామని.. ఆసుపత్రికి కావాల్సిన సౌకర్యాలు, సిబ్బందిని కేటాయించాం అన్నారు. కానీ ఇక్కడ రోగులకు సరైన వైద్య సేవలు అందడం లేదన్నారు. చిన్న వాటికి కూడా అనంతపురం, ధర్మవరం ఆసుపత్రులకు రెఫర్ చేస్తూ రోగులను ఇబ్బంది పెడుతున్నారన్నారు. దీనిపై పత్రికలు, మీడియాలో కథనాలు వచ్చినా మీలో మార్పు రాలేదన్నారు. మీకు ఏమైనా అవసరం ఉంటే నా దృష్టికి తీసుకు రావాలన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ వోల్టేజి సమస్య గురించి ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకొచ్చారు. సరైన టిక్నీషియన్ కు చూపిస్తే సమస్య పరిష్కారం అవుతుందని మీరు చేయలేకపోతే నేనైనా టెక్నీషియన్ ను పంపిస్తానన్నారు. ఇక నుంచి ఇక్కడ రోగులు ఇబ్బంది పడితే దానికి మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు.

# చేనేత వృత్తిదారుల సమస్యలపై మంత్రి తక్షణ స్పందన

**- నష్టపోయిన చేనేత కార్మికులను గుర్తించి సేకరించాలంటూ అధికారులకు ఆదేశాలు.**

**- చేనేతల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి భరోసా**






**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న ఏకధాటి వర్షాల కారణంగా చేనేత వృత్తిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షపు నీరు మగ్గం గుంతల్లోకి చేరడంతో, చీరల తయారీకి వినియోగించే వార్పు, సప్పూరి, జరీ వంటి ముడి సరుకులు పూర్తిగా దెబ్బతిని పెద్ద నష్టం వాటిల్లింది. ఈ పరిణామాన్ని గమనించిన రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణమే స్పందించారు. నష్టపోయిన చేనేత కార్మికులను గుర్తించి, వారిపై సమగ్ర సమాచారం సేకరించి అందించాలని ఆయన ధర్మవరం ఆర్డీవో మహేష్, మునిసిపల్ కమిషనర్ ఎమ్మార్వో సురేష్ బాబు, హ్యాండ్లూమ్స్ అసిస్టెంట్ డైరెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. మంత్రి ఆదేశాల మేరకు అధికారులు ధర్మవరం పట్టణంలోని దుర్గా నగర్, ఇందిరమ్మ కాలనీ, ఎల్-3 కాలనీలలో పర్యటించి మగ్గం గుంతల పరిస్థితిని, నష్టపోయిన చేనేత వృత్తిదారుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చేనేత వృత్తి ధర్మవరంలో వేలాది కుటుంబాల జీవనాధారమని గుర్తుచేసిన మంత్రి, ఈ వర్షాల వల్ల నష్టపోయిన చేనేత వృత్తిదారులను రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. నష్టపోయిన వారందరికీ ఆర్థిక సహాయం మరియు సబ్సిడీల రూపంలో తక్షణ సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి చేనేత వృత్తిదారుల కష్టాలను సానుభూతితో అర్థం చేసుకొని, వారిని రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.

# భారత్ ఐకాన్ నేషనల్ అవార్డ్‌కు సోమిశెట్టి సరళ ఎంపిక



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, శిఖరం ఆర్ట్ థియేటర్స్ సంయుక్త ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ రంగాలలో నవిష్ణాతులైన వారికి ఇస్తున్న "భారత్ ఐకాన్ నేషనల్ అవార్డ్"ను శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణ నివాసి సోమిశెట్టి సరళ ఎంపికయ్యారు. జానపద గాయని, పరిశోధనాత్మక రచయిత గా దేశ స్వాతంత్ర్య ఉద్యమం గురించి అలాగే మరుగున పడిన స్వాతంత్ర్య వీరుల కథనాలు రచిస్తూ ఇప్పటికే మంచి గుర్తింపు పొందడం జరిగింది. తన గానములో అందరినీ ముగ్ధుల్ని చేసింది. జాతీయ స్థాయిలో డి డి ఆర్ ప్రాజెక్ట్ బ్రాండ్ అంబాసిడర్ గా నిలిచిన సరళ కృషి ని గుర్తించి అవార్డ్ ప్రకటించారు. ఈ విషయాన్ని సంస్థ చైర్మన్ కృష్ణ గోల్ల తెలియచేస్తూ ఆహ్వానించారని సరళ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆగష్టు 19వ తేదీన లోక్ కళా మంచ్, న్యూ ఢిల్లీ నందు కేంద్ర మంత్రి మీనాక్షి లేఖి చేతులపై అందుకొనున్నానని తెలిపారు. సరళ వ్రాసిన స్వాతంత్ర్య వీరుల కథనాలు ఇప్పటివరకు 218 ఏ కే ఏ ఎం. అక్కం. కామ్ అనే వెబ్సైట్ నందు పబ్లిష్ అయిన రచయితగా దక్షిణ భారత స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం హర్షదాయకం అని పలువురు విద్యావంతులు, కళాకారులు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలి..

**- రైల్వే స్టేషన్ మాస్టర్ చల్లా నరసింహనాయుడు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకున్నప్పుడే దేశము అభివృద్ధి బాటలో నడుస్తుందని రైల్వే స్టేషన్ మాస్టర్ చల్లా నరసింహనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా అధికారుల ఆదేశాల మేరకు పట్టణంలోని రైల్వే స్టేషన్లో హర్ ఘర్ తిరంగా అనే కార్యక్రమంలో భాగంగా రైల్వే స్టేషన్ మాస్టర్ తో పాటు హెల్త్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కమర్షియల్ సూపర్వైజర్ వద్దన్నా, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ పుల్లయ్య, రైల్వే జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్ పోలీస్ అధికారులు, వారి సిబ్బంది, ప్రభుత్వ రైల్వే పోలీస్ జమీందార్ షణ్ముగానంద రెడ్డి, లెఫ్ట్ టేషన్ మేనేజర్ రామలింగారెడ్డి, రైల్వే క్యాంటీన్ యజమాని జింకల రాజన్న, రైల్వే సిబ్బంది, రైల్వే ఆటో స్టాండ్ కార్మికులు, రైల్వే ప్రయాణికులు అందరూ కలిసి జాతీయ జెండాను చేతపట్టుకుని ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ స్థాయిలో భారతదేశం ఎంతో మంచి గుర్తింపు పొందిందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దేశము నాకు ఏమి ఇచ్చింది అని కాకుండా, దేశానికి నేను ఏమి చేశాను అన్న ఆలోచనలతో నేటి యువతీ యువకులు ముందుకు వెళ్లాలని వారు పిలుపునిచ్చారు.




# ధర్మవరంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**- పాల్గొన్న కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా కొనసాగుతోందని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం 1 గంటకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు . మునిసిపల్ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ పట్టణ వ్యాప్తంగా సాగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు. కాలేజ్ గ్రౌండ్ నుండి గాంధీ బొమ్మ వరకు జాతీయ పతాకాలను ఊపుతూ, దేశభక్తి నినాదాలతో, ఈ ర్యాలీ సాగింది. కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఇంటిపైన జాతీయ పతాకాన్ని ఎగరవేయడం ద్వారా మన దేశ గౌరవం, ఐక్యత, దేశభక్తి ప్రతిఫలించాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఎస్ విజయభాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

# ధనుర్ స్కాన్,డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభం



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్ :** ధర్మవరం పట్టణంలోని సెరికల్చర్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన ధనుర్ స్కానింగ్ మరియు డయాగ్నస్టిక్స్ సెంటర్ ను గురువారం అట్టహాసంగా ప్రారంభించారు. ఈ ఈ దయాగ్నస్టిక్ సెంటర్ ను నిర్వాహకులు డాక్టర్. దేవంగ శ్రావణి, డాక్టర్. నున్నా మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్లు శ్రావణి, మధు లు మాట్లాడుతూ అత్యాధునిక పద్ధతుల్లో సుమారు 20 రకాల సేవలు అందుబాటులో ఉంటాయని వారు తెలిపారు. ప్రధానంగా 2డి, 3డి , 4డి, 5డి స్కాన్, ప్రెగ్నెన్సీ మరియు గైకాలజీ స్కానింగ్, రొమ్ము అల్ట్రా సౌండ్, డాప్లర్ స్టడీస్, లివర్ ఎలోస్టోగ్రాఫీ, మాస్టర్ హెల్త్ చెకప్, డిజిటల్ ఎక్సరే తదితర స్కానింగ్ నిర్వహించడానికి ఏర్పాటు చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు.

# తాడిమర్రిలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీ

**- దేశభక్తిని చాటిన ప్రభుత్వ అధికారులు**



**తాడిమర్రి, మేజర్ న్యూస్** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలన్న కేంద్ర ప్రభుత్వ పిలుపులో భాగంగా, మండల కేంద్రంలో "హర్ ఘర్ తిరంగా" ర్యాలీని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయం నుండి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి వెంకట రంగా రావు , తహసిల్దార్ బాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీ తాడిమర్రి ప్రధాన కూడలి నుంచి ప్రారంభమై, ప్రధాన వీధుల గుండా సాగింది. కునుకుంట్లకు వెళ్ళే దారి వద్ద మానవహారం నిర్వహించారు. ర్యాలీలో , ఎం.ఇ.ఓ కృష్ణ మోహన్ , ఎంపిడిఓ కార్యాలయం అడ్మినిస్ట్రేటివ్ అధికారి నాగేంద్ర బాబు ఏపీఓ అనిల్ కుమార్ రెడ్డి ,ఐసీడీఎస్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామంలో లో దేశభక్తి వాతావరణాన్ని నింపింది. ఈ ర్యాలీ చూసిన గ్రామ ప్రజలు తమ తమ ఇళ్లపై జెండాలను ఎగురవేయడానికి ఆసక్తి చూపించారు.

# చెర్లోపల్లిలో మీ సమస్య మా బాధ్యత




రాప్తాడు మేజర్ న్యూస్ :మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో మండల కన్వీనర్ పంపు కొండప్ప ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు గురువారం మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు వివిధ రకాల సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు అనంతరం మండల కన్వీనర్ పంపు కొండప్ప మాట్లాడుతూ సమస్యలను ప్రజల నుంచి తెలుసుకోవడానికి ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ కార్యక్రమం రూపొందించిందని గ్రామాల్లో నెలకొన్న ప్రతి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు , సహకార సంఘం అధ్యక్షులు గోపాల్ ,క్లస్టర్ల నారాయణస్వామి, రాము తెదేపా నాయకులు వడ్లమూడి కేశవ , బాబయ్య ,బొగ్గు కేశవ ఫీల్డ్ అసిస్టెంట్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్ల ర్యాలీకి భారీగా తరలిన రైతులు



తనకల్లు, మేజర్ న్యూస్ :రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకంపై రైతులతో సంఘీ భావం తెలుపుతూ ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో కదిరిలో చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీకి గురువారం తనకల్లు మండలం నుండి 60 ట్రాక్టర్లతో భారీగా తరలి వెళ్లారు. రైతులు ఆనందంతో ట్రాక్టర్లకు పూలమాలలు వేసి, పతాకాలు ఎగురవేస్తూ, ప్రభు త్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి మాట్లా డుతూ సూపర్ సిక్స్ పథకాలు 98 శాతం పూర్తి కావడంతో పాటు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రాష్ట్రంలో 46 లక్షల మందికి రూ. 2,342,92 కోట్లు రైతు ఖాతాలోకి నేరుగా జమ చేయడం హర్షిం చదగ్గ విషయం అన్నా రు. మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు మాట్లాడు తూ అన్నదాత సుఖీభవ పథకం ద్వారా శ్రీ సత్య సాయి జిల్లాలో 2,65,040 మంది రైతులకు 150 కోట్ల 87 వేలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అందజేసిన కూటమి ప్రభుత్వాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటార న్నారు. అనంతరం పులి వెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిం చిన సందర్భంగా భారీగా టపాసులు పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సీనియర్ నాయకులు ఆనంద రెడ్డి, చామంతి వెంకట రమణ, మాజీ సర్పం చ్ బుగిడే గోవిందు, కొక్కంటి మధుకర్ నాయుడు, మాజీ ఎంపీటీసీ రెడ్డప్ప రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పీజీ మల్లికార్జున, దేగాని వారిపల్లి శంకర్ నాయుడు, మాధవ రెడ్డి, జయ కుమార్ నాయక్, ఓబులేసు బాలకృష్ణ, నాగ భూషణం శెట్టి, బోడెన్న తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలం పరిధిలో కల్లూరు గ్రామంలో గురువారం హర్ ఘర్ తిరంగా యాత్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యా యులు, ఎస్ఎంసి సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామంలో వీధి వీధిన త్రివర్ణ పతాకం చేపట్టి ర్యాలీ నిర్వ హించి, ప్రజలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.యన్. ప్రకాష్, ఉపా ధ్యాయులు శ్రీరా ములు, నాగరాజు, మం జుల, వాణి, శ్రీరాములు, మున్వర్, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్, ఎస్ఎంసి సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి విద్యా మందిరంలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని కొక్కంటి క్రాస్ శ్రీ సరస్వతి విద్యా మందిరంలో గురు వారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రాంగణం పూలతో, రంగ వల్లులతో అలంకరించబడింది. విద్యార్థులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో పాల్గొని ఆకట్టుకున్నారు. కోలాట భజన, కీర్తనలతో కార్యక్రమం ఉత్సాహం గా సాగింది. వెన్నల కుండలతో ఆట పాటలు నిర్వహించగా, ఉపాధ్యా యులు పిల్లలకు శ్రీకృష్ణుడి బాల్య చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ పీజీ నరేష్, చైర్మన్ సనత్ కుమార్, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్ వితరణ

లేపాక్షి , మేజర్ న్యూస్ :మండలంలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పనిచేస్తూ ఈ మధ్యనే ప్రధానోపా ధ్యాయులుగా పదోన్నతి పొంది అగళి మండలం ఆర్ జి హల్లి ఉన్నత పాఠ శాలకు వెళ్లిన ఎల్ఆర్ గోపి గురువారం కొండూరు ఉన్నత పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్, టైమర్ ను వితరణ చేశారు. దాదాపు 5వేల విలువచేసే బెల్ ఇచ్చినందుకు, ఎల్ ఆర్ గోపి కి ప్రధానోపాధ్యాయులు శేషగిరి బాబు, వ్యాయామ ఉపాధ్యాయులు శివకుమార్, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ధన్య వాదాలు తెలియజే శారు. దీనివల్ల పిల్లలకు ఎంతో ఉపయోగముంటుందని ప్రధానోపా ధ్యాయులు తెలియజేశారు.



### ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులపై ప్రేమతోనే

# అన్నదాత సుఖీభవ అమలు : ఎమ్మెల్యే కందికుంట

### - కదిరిలో అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ

### - 500 ట్రాక్టర్లతో భారీ ర్యాలీ చేపట్టిన అన్నదాతలు, కూటమి నాయకులు







కదిరి, మేజర్ న్యూస్ :గత ఎన్నికల సమ యంలో అన్నదాతను ఆదుకోవాలన్న ఏకైక లక్ష్యంతో అన్నదాత సుఖీభవ హామీని ఇవ్వడం జరిగిందని, అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కేంద్రం పీఎం కిసాన్ పథకం ద్వారా అందిస్తున్న రూ.6000 లు, రాష్ట్ర ప్రభుత్వం 14000 కలిపి ఏడాదికి రూ. 20 వేలు అందిస్తున్నట్లు ఎమ్మె ల్యే కందికుంట వెంక టప్రసాద్ తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రూ. 7000 లు రైతుల ఖాతాల్లో నగదు జమ కావ డంపై.. ముఖ్య మంత్రికి కృతజ్ఞతలు తెలపడానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో కదిరి పట్టణంలో గురు వారం 500 ట్రాక్టర్ల తో ర్యాలీని అన్నదాతలు నిర్వహించారు. మొదటగా పట్టణ సమీపం లోని మదనపల్లి రోడ్డులో ఉన్న పివిఆర్ ఫంక్షన్ హాల్ నుంచి ట్రాక్టర్ల ర్యాలీని కొనసా గించగా.. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ట్రాక్టర్ ను నడపడం జరిగింది. పివిఆర్ ఫంక్షన్ హాల్ నుండి పట్టణంలో అంబేద్కర్ కూడలి వరకు మూడు కిలోమీటర్ల మేర ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అన్నదాత సుఖీభవ పథకమే కాదు రైతు లంటే ఎంతో ప్రత్యే కమైన అభిమాన మని, రైతాంగాన్ని ఆదుకోవాలని లక్ష్యం తో ఎడారిగా మారు తున్న అనంతపురం జిల్లాకు కృష్ణ నదీ జలాలను తీసు కొచ్చారని తెలిపారు. ఈ ప్రాంతానికి కృష్ణా జలాలు వచ్చాయని, అలాగే కదిరి నియోజకవర్గంలోని చెర్లోపల్లి రిజర్వాయర్ కు నీరు వచ్చి చేరిందా లేదా అని రైతులను ప్రశ్నించగా.. రైతులు నీరు వచ్చిందని ఉత్సా హంగా పెద్ద ఎత్తున హర్షతిరేకం వ్యక్తం చేస్తూ తెలిపారు. అలాగే ప్రస్తుతం హంద్రీనీవా కాలువ లైసెన్సింగ్ పనులకు రూ.2 వేల కోట్లు కేటాయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. గత వైసిపి పాలనలో పుంగనూరు పుడంగి వచ్చి ఒక గేటు ఎత్తా డని అంతే తప్ప చేసింది శూన్యమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలతో పాటు జగన్మోహన్ రెడ్డి చెత్త పాలనను అసహ్యించుకొని కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. నేటి నుంచి మహిళలకు శ్రీ శక్తి పథకం కింద బస్సుల్లో ఉచిత ప్రయాణం హామీని అమలు చేస్తున్నట్లు వివరించారు. ట్రాక్టర్ ర్యాలీకి నియోజకవర్గ వ్యాప్తంగా తరలి వచ్చిన రైతులకు, కూటమి శ్రేణులకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ధన్యవాదాలు తెలియ జేశారు. కాగా మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, ఇతర నాయకులు రైతులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది.

**మాజీ మంత్రి పెద్దిరెడ్డి కి చురకలంటించిన ఎమ్మెల్యే కందికుంట**

కదిరి పట్టణంలో ఎమ్మెల్యే కందికుంట ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించి.. అంబేద్కర్ సర్కిల్ నందు రైతులను ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడు తుండగా.. పుంగ నూరు నుండి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కాన్వాయ్ అంబేద్కర్ సర్కిల్ కు వచ్చిన విషయాన్ని నాయ కులు ఎమ్మెల్యే కు తెలిపారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి ఉద్దేశించి ఎమ్మెల్యే కందికుంట మాట్లా డుతూ ఏమయ్యా పెద్దిరెడ్డి.. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రైతుల కోసం అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశారని.. చూడవయ్యా కదిరిలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వ హించగా రైతన్న లు రెట్టింపు ఉత్సా హంతో తరలివచ్చా రని, ఒకసారి చూడ వయ్యా అంటూ మాజీ మంత్రికి ఎమ్మెల్యే కందికుంట చురకలు అంటించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ చైర్ పర్సన్ దిల్షా దున్నిసా బాగావుద్దీన్, మహిళా నాయకు రాలు పర్వీన్ భాను, నాయకులు బండారు నాయుడు, బాహా వుద్దిన్, బాబయ్య తో పాటు నియోజక వర్గంలోని ఆరు మండలాల కన్వీనర్లు, సర్పంచులు ఎంపీ టీసీలు, ఎంపీపీలు, ఇతర ప్రజాప్ర తిని ధులు, మున్సిపల్ కౌన్సిలర్లు, రైతన్నలు, కూటమి నాయకులు , అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్న వారిలో ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ జాతీయభావం పెంపొందించుకోవాలి..

### - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్..

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ప్రతిఒక్కరిలో జాతీయభావం పెంపొందించుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పిలుపునిచ్చారు. గురువారం హర్ ఘర్ తిరంగ కార్యక్రమం లో భాగంగా శ్రీ సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నుండి వై జంక్షన్ వరకు సాగిన ర్యాలీ ని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ జండా ఊపి ప్రారంభించారు. ప్రతి ఒక్కరు త్రివర్ణ పతాకాన్ని చేతబట్టి దేశభక్తిని చాటుతూ ర్యాలీ నిర్వహించారు .వై జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి దేశభక్తి ఉట్టిపడేలా అందరిచేత కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ప్రతి ఇంటా దేశభక్తి ఉట్టిపడేలా ఔన్నత్యాన్ని చాటి చెప్పాలని అన్నాడు. ప్రతి ఇంటా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఈవో కృష్ణయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫైరోజా బేగం, డిఎస్డీఓ ఉదయ్ భాస్కర్, డిపివో సమత, అధికారులు, ఏఎంఎంలు పాల్గొన్నారు.



## భాష్యం పాఠశాలలో రక్తదాన శిబిరం



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా హిందూ పురం పట్టణంలోని భాష్యం ఇంగ్లీష్ మీడి యం పాఠశాల ప్రాం గణంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు, ప్రభుత్వ ఆసుపత్రి రక్త సేకరణ వాహనం ద్వారా రక్తాన్ని సేకరించారు, 20 మంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు రక్తదానం చేశారు రక్తదానం చేయడం వల్ల ఎంతోమంది ప్రాణాలను తక్షణం కాపాడవచ్చు అని అతిథిగా పాల్గొన్న ఉమర్ ఫరూఖ్ ఖాన్ అన్నారు. ఈ కార్యక్రమాన్ని సీఈఓ అనిల్ కుమార్, జెడ్ ఈ ఓ రవివర్మ ఆదేశాల మేరకు ప్రిన్సిపల్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణంలోని భాష్యం పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను చిన్నారులతో కలిసి ఘనంగా నిర్వహించుకున్నారు, భాష్యం పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఉట్టిని ఏర్పాటు చేసి చిన్నారులతో కొట్టించారు, చిన్నారులు శ్రీకృష్ణుడు ,రాధా వేషధారణలో, అలరించారు పాఠశాల ప్రాంగణం రాధాకృష్ణులతో కోలాహలంగా చక్కటి వాతావరణం లో కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్ , హెచ్ ఎం దీపిక రెడ్డి ,ఉపాధ్యాయ బృందం చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




సూర్య

19వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు




నిజాలను నిర్భయంగా రాస్తూ..ప్రజాసమస్యల పరిష్కారానికి చొరవ చూపుతూ..దినదిన అభివృద్ధి చెందుతున్న నేటి దిన పత్రిక సూర్యకు..

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

పి.నాగమధుసూధన్
మండల వ్యవసాయాధికారి,తలుపుల

తలుపుల మండల వ్యవసాయ శాఖ సిబ్బంది



సూర్య

19వ వార్షికోత్సవ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు




మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి, రైతులు సేంద్రీయ ఎరువులనే వాడండి
నీటిని వృథా చేయకండి, అటవి ప్రాంతానికి నిప్పు పెట్టకండి, రైతులు చెక్‌డ్యాంలు కుంటలు ఏర్పాటు చేసుకోవాలి






బాబా ఫక్రుద్దీన్, మేనేజర్
రూరల్ అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ సొసైటీ,
తలుపుల, శ్రీ సత్యసాయి జిల్లా


## జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

**ఎస్. లక్ష్మీనారాయణ**
ఫోన్ నెంబర్: 63011 07116


HAPPY INDEPENDENCE DAY 15th AUGUST
79 INDEPENDENCE DAY

సూర్య www.suryaa.com

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయముగా రాస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ....
అలుపెరుగని పోరాటం సాగిస్తూ.... 19వ వార్షికోత్సవము జరుపుకుంటున్న...
నేటి దినపత్రిక... సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

ధర్మవరం. టౌన్‌ప్లాన్ విభాగం కార్యాలయ సిబ్బంది.



సూర్య www.suryaa.com

మండల ప్రజానీకానికి,
అధికారులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి మరింత మెరుగైన సేవలు పొందాలని ఆకాంక్షిస్తూ..

79వ స్వాతంత్ర్య దినోత్సవ మరియు
నేటి దినపత్రిక సూర్యకు
19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

79th INDIA INDEPENDENCE DAY AUGUST 15



శివతేజ ఏ.ఈ., (ఆపరేషన్)
విద్యుత్ శాఖ, ముదిగుబ్బ


## విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.

**వజ్రకరూరు, విడపనకల్లు**


79 CELEBRATING INDEPENDENCE DAY

India Independence day

సూర్య www.suryaa.com

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయముగా రాస్తూ, ప్రజలకు , ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ....
అలుపెరుగని పోరాటం సాగిస్తూ.... 19వ వార్షికోత్సవము జరుపుకుంటున్న...
నేటి దినపత్రిక... సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

ధర్మవరం. ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ కార్యాలయ సిబ్బంది.



79 CELEBRATING INDEPENDENCE DAY

సూర్య www.suryaa.com

19వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

నిజాలను నిర్భయముగా రాస్తూ, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ....
అలుపెరుగని పోరాటం సాగిస్తూ.... 19వ వార్షికోత్సవము జరుపుకుంటున్న...
నేటి దినపత్రిక... సూర్య యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్ట్ సోదరులకు
మా హృదయపూర్వక శుభాకాంక్షలు..

ధర్మవరం మునిసిపాలిటి సిబ్బంది..

## సొమ్మొకరిది..

# సోకొకరిది

- భక్తుల చందాలతో దేవాలయం నిర్మాణం
- తామే కట్టించామంటూ ఓ రాజకీయనాయకుడు ఫోజు
- తమ తల్లితండ్రుల పేరుతో బోర్డు ఏర్పాటు
- ఆగ్రహం వ్యక్తం చేసిన వార్డు ప్రజలు
- బోర్డు తొలగింపు




**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** శ్రీ జానకీ రామాలయం కోసం పేద ధనిక అనే తేడా లేకుండా భక్తులందరూ పైసాకు పైసా పోగుచేసి నిర్మాణం చేస్తే రెడ్డి భవానం తలారి దుప్పటి అన్నట్లు రాజకీయ ముసుగులో ఓ నాయకుడు అంతా తామే ఆలయం నిర్మించినట్లు ఏకంగా తన తల్లిదండ్రుల పేరుతో దేవాలయం ముందు బోర్డు ఏర్పాటు చేశారు. ఊరు వాడ తిరుగుతూ చందాలు వసూలు చేసి రామాలయం నిర్మిస్తే ఇందులో ఎటువంటి సంబంధం లేని ఓ రాజకీయ నాయకుడు బోర్డు ఏర్పాటు చేయడం పట్ల ఆగ్రహించిన వార్డు ప్రజలు, భక్తులు ఏకంగా ఆ బోర్డును తొలగించిన సంఘటన పట్టణంలోని 40 వార్డులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని తారకరామాపురం శ్రీ జానకి రామాల య్యాన్ని భక్తులందరూ చందాలు వేసుకొని నిర్మించారు. నూతన ఆలయాన్ని ఏడాది ఫిబ్రవరి 7వ తేదీన విగ్రహ ప్రతిష్ట వేలాదిమంది భక్తుల రామనామ స్మరణాల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ఆలయ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరి దగ్గర చందాలు వసూలు చేసి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని జయప్రదంగా ముగించారు. కానీ కొంతమంది రాజకీయ పెద్దలు మేమే సొంతంగా ఈ దేవాలయాన్ని కట్టించామని ముఖద్వారం వద్ద బోర్డు నెలకొల్పడం తో భక్తుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. సొమ్ము ఒకరిది సోకుమరొకరిదా? అంటూ అన్నయ్యకు తీరుపై తమ ఆగ్రహాన్ని వెలగక్కారు దీంతో ఆ బోర్డును ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తూ పలువురు భక్తులు స్థానికులు ఆ కమిటీ సభ్యులకు ఏకంగా ఫిర్యాదు చేశారు. అయితే రాజకీయ నాయకునికి భయపడిన ఆ కమిటీ సభ్యులు కూడా తమ నిస్సహాయతను వ్యక్తం చేసినట్లు సమాచారం. భక్తులు వార్డు ప్రజలు ఏకమై ఆ బోర్డును తొలగించారు. ప్రతి ఒక్క ఇంటి నుంచి దాదాపు 3 వేల పైచిలుకు వసూలు చేయడం జరిగిందని ఆ బోర్డు పెట్టిన వారికి ఆ కమిటీ సభ్యులు తెలియజేశారే గాని బోర్డును తొలగించడంలో మాత్రం చూసి చూడనట్లు వివరించడం పలువురిని తీవ్ర దిగ్భ్రాంతిని కలుగజేసింది. భక్తులు, ప్రజలు అసహనాన్ని వ్యక్తం చేస్తూ దేవాలయాన్ని దేవాలయం గానే చూద్దామని ఇందులో రాజకీయ ప్రవేశాలకు ఏమాత్రం అవకాశం ఇవ్వకూడదని వార్డు ప్రజలు భక్తులు నిర్ణయించినట్లు స్థానికులు పేర్కొన్నారు.

# పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం పోరాటాలు ఉధృతం చేస్తాం

- జిల్లా సమగ్ర అభివృద్ధిపై సిపిఐ జిల్లా మహాసభల్లో అనేక తీర్మానాలు చేసాం
- సిపిఐ నూతన జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి వెల్లడి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, రాయలసీమ పెండింగ్ ప్రాజెక్టులు చేయాలనే లక్ష్యంగా వచ్చే మూడేళ్లలో కూటమి ప్రభుత్వంపై పోరాటాలు ఉధృతం చేస్తామని సిపిఐ అనంతపురం జిల్లా నూతన కార్యదర్శి పి నారాయణస్వామి పేర్కొన్నారు. ఈనెల 12-13 తేదీల్లో అనంతపురం నగరంలో నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభల సందర్భంగా చేసిన తీర్మానాలను సహాయ కార్యదర్శులు మల్లికార్జున, రాజారెడ్డిలతో కలిసి మీడియా సమావేశంలో ఆయన వివరించారు. గడచిన రెండు రోజులుగా అనంతపురం జిల్లా సమగ్ర అభివృద్ధికి, పెండింగ్ ప్రాజెక్టుల సాధనకు రైతులు , మహిళలు , కార్మికులు , ఉద్యోగులు సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. 25వ జిల్లా మహాసభల్లో నన్ను జిల్లా కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర పార్టీ నాయకులకు జిల్లా పార్టీ నాయకులకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా సహాయ కార్యద ర్శులుగా చిరుతల మల్లికార్జున,రాజారెడ్డి లను నియమించారన్నారు. 25వ జిల్లా మహాసభల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేకసమస్యలపై వాటిపరిష్కారం కోసం వచ్చే 26 వ జిల్లా మహాసభల వరకు ప్రాణాళిక లు సిద్ధం చేశామన్నారు. ప్రజలకు వాగ్దానాలపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని డిమాండు చేశారు. జిల్లా సహాయ కార్యదర్శులు సీ. మల్లికార్జున, జె. రాజారెడ్డి, మాట్లాడుతూ ఈనెల 12,13 తేదీలలో జరిగిన మహాసభల్లో 37 తీర్మాలను ఆమోదించారని, వాటి పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగుతామన్నారు. అనంతపురం జిల్లాలో సకాలంలో వర్షాలు కురవక కరువు పరిస్థితులు అలముకొన్నాయని వలసలను నివారించి రైతాంగాన్ని ఆదుకోవాలని



డిమాండు చేశారు. జిల్లాలో పండ్ల తోటలు అధికంగా పండుతున్నందున హార్టికల్చర్ హబ్ గా ప్రకటించాలని, రాయలసీమ అభివృద్ధికి 30 వేల కోట్ల రూపాయలు ప్యాకేజీ ప్రకటించి ఆదుకోవాలని కోరారు. అవుట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగులకు పిఆర్సి అమలు చేయలేదని, ఉద్యోగులకు ఐఆర్, కూడా ప్రకటించాలని డిమాండు చేశారు. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు రూ. 35 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. . ఈ విలేకరుల సమావేశంలో జిల్లా కార్యదర్శ వర్గ సభ్యులు ఎన్.శ్రీరాములు, పి. రామకృష్ణ, తలారి నారాయణస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు బి. రమణ, సంతోష్ కుమార్, శ్రీశైలం రాజేష్ గౌడ్, ఇ. కుళాయి స్వామి, చిరంజీవి, రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి మేకల రమేష్, సహాయ కార్యదర్శి నీళ్లపాల్ల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఆర్గనైజేషన్ కార్యదర్శి కందుకూరు నాగరాజు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు, అనంతపురం రూరల్ మండల సహాయ కార్యదర్శి దుర్గా ప్రసాదు, జిల్లా సమితి సభ్యులు ఇ.జయలక్ష్మి, జి.శారదలు పాల్గొన్నారు.

## వివాహ కార్యక్రమానికి హాజరైన ఇంచార్జ్ ఈరలక్కప్ప

మడకశిర, మేజర్ న్యూస్: ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశవేశ్వర రెడ్డి కుమారుని ప్రణయ్ రెడ్డి,సాయి రోహిత, వివాహ వేడుకలను అనంతపురం పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ శుభ కార్యక్రమానికి వైయస్సార్సీపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప అదే విధంగా నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నియోజకవర్గం యుజన విభాగం అధ్యక్షులు శేషాద్రి, క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు నరసింహ, ముఖ్య నాయకులు నీలకంఠా



పురం తిప్పేస్వామి, హరే సముద్రం లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గుండె పోటుతో యువరైతు మృతి



**ధర్మవరంటౌన్ మేజర్ న్యూస్:** ధర్మవరం టౌన్ 9వ వార్డు చిన్నూరు కు చెందిన పేద యువరైతు వీరారెడ్డి (38) గుండెపోటుతో గురువారం మరణించాడు. వ్యవసాయం చేస్తూ జీవనం చేసేవాడు, వ్యవసాయంలో పంటలు సరిగా పండక కుటుంబ జీవనం కోసం అప్పులుచేసి ఎద్దులబండి పెట్టుకుని బాడుగకు వెళ్ళేవాడు, ఇతనికి భార్య శాంతి, కుమారుడు పవన్ కుమార్ రెడ్డి, కుమార్తె స్నేహలత, వృద్ధుడైన తండ్రి పాపిరెడ్డి ఉన్నారు. బుధవారం ఒక వివాహ కార్యక్రమానికి వెళ్ళిన వీరారెడ్డి గుండెపోటు రావడంతో ఒక్కసారిగా కుప్పకూలీ పడిపోయాడు. అక్కడేవున్న పలువురు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ పెద్దదిక్కు మరణించడంతో ఇక మాకు దిక్కెవరంటూ కుటుంబ సభ్యులు రోదిస్తున్న తీరు పలువురిని కలచివేసింది. మృతిని కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

## కోన కణ్వాశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమికి తరలిరండి



చెన్నేకొత్తపల్లి ( మేజర్ న్యూస్): చెన్నై కొత్తపల్లి సమీపాన త్రికోణకారపు కొండ కోనల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో వెలిసిన కోన కన్మాశ్రమం లో ఈ నెల 16న జరగబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవానికి భక్తాదులు తరలి రావాలని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. శనివారం కోన కన్వాశ్రమంలోని పాండురంగ స్వామి సన్నిధిలో జరిగే శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శ్రీ దత్తానంద గిరి స్వామి ఆధ్వర్యంలో నిర్వహించబడునున్నారు. భక్తులు విరివిగా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులై తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని కోరారు శనివారం ఉదయం 5:30 కు శ్రీకృష్ణ సుప్రభాతం స్వామి వారి మాల ధారణ ఇరుముడులు సమర్పణ వేద పండితులు హెూమం నిర్వహించెదరు. 6:30కు భగవద్గీత పారాయణం ఏడు గంటలకు ధ్వజారోహనమ్ మరియు గోపూజ, ఉదయం 7:30 నుండి సాయంత్రం 4:30 వరకు అఖండ భగవన్నామ భజన ఉంటుందన్నారు.సాయంత్రం మూడు నుంచి నాలుగున్నర వరకు విద్యార్థులచే చెక్కభజన, కోలాటం సాంస్క కార్యక్రమాలు ఉంటాయన్నాను సాయంత్రం 4:30 నుండి 5 గంటల వరకు ఉట్టికొట్టుట అనంతరం రుక్మిణీ సమేత పాండురంగ స్వాముల వారు ఊరేగింపు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కోన క్షేత్ర ఆశ్రమ అధ్యక్షులు మరియు నిర్వాహకులు తెలిపారు శనివారం రాత్రి 6 గంటలకు ఏడు గంటల వరకు స్వామివారి తీర్థ ప్రసాదాల వినియోగం రాత్రి 8 గంటలకు నుండి సర్వజన సమారాధన మరియు భజన కార్యక్రమాలు ఉంటాయన్నారు.

## సబ్ జైలు ఖైదీ మృతిపై 18న ఆర్డీవో విచారణ



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని సబ్ జైల్ లో గల శ్రీనివాసులు (50) రిమాండ్ ఖైదీ నెంబర్ 1254 అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రిలో జనవరి 14వ తేదీ మృతి చెందిన పాఠకులకు విధితమే. ఈ సందర్భంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఈనెల 18వ తేదీన సోమవారం విచారణ చేయనున్నట్లు ఆర్డీవో మహేష్ తెలిపారు. జైలు ఖైదీ సాధారణంగా మృతి చెందాడా? లేదా ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా అన్న కోణంలో విచారణ చేపట్టనున్నట్లు ఆర్డీవో తెలిపారు. అంతేకాకుండా మరణించిన వ్యక్తి గురించి తెలిసిన సమాచారంను అఫిడిబేట్ రూపేన గాని ప్రత్యక్షంగా గాని తెలియజేయవలసినదిగా వారు కోరడం జరిగింది.

## విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందించాలి

**- మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విద్యార్థులలో నైతిక కొలువలు పెంపొందించాలని మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కార్యదర్శి సాయి ప్రసాద్, పద్మావతి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించే దిగాను వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు, విద్యార్థి దశలో ఆచరించదగిన విషయాలు అన్న అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించగా ఎంతోమంది విద్యార్థులు తమ ప్రతిభను ఘనపరిచారు. ఉత్తమ వ్యాసరచన ప్రతిభలో ప్రథమ విజేత టీ ఆర్షియా బీఎస్సీ మూడవ సంవత్సరం, ద్వితీయ విజేత జె.అయేషా బీఎస్సీ మూడవ సంవత్సరం, ఈ విద్యార్థులకు సర్టిఫికెట్స్ ను మెమెంటోస్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా సంస్థ ఉపాధ్యక్షులు మంజు నాథ్, డైరెక్టర్లు సోమేశ్వర్ రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## కూడేరులో ఘనంగా హర్ ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం..

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం యందు ప్రైవేటు పాఠశాల లు శ్రీ సంగమేశ్వర, జాగృతి, జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ పాఠశాల విద్యార్థులతో కలిసి గురువారం హార్,ఘర్ తిరంగా ర్యాలీ ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర మం ఇంచార్జ్ నారాయణపురం రామాంజనేయులు, నేతృత్వంలో ముఖ్య అతిథులుగా, బిజెపి అనంతపురం జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చిరంజీవి రెడ్డి, మండల అధ్యక్షులు నాగరాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు నారాయణపురం నాగేష్ ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ముఖ్యంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఊరేగింపు కూడేరు గ్రామం పురవీధుల గుండా భారీ ర్యాలీ ఊరేగింపు చేస్తూ, అనంతపురం బళ్లారి జాతీయ రహదారిపై ఊరేగింపు ప్రదర్శిస్తూ కలగళ్ల రోడ్డు దగ్గర జాతీయ గీతంతో ర్యాలీని ముగింపుచేశారు.ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆజాదికా అమృత్ మహోత్సవ్లో భాగంగా ప్రతి ఇంటిపైమువ్వన్నెల జెండా పతాకం ఎగుర వేయాలని ప్రజలకు, విద్యార్థులకు, అధికారులకు ప్రజాప్రతి నిధులకు, నేటి భారత పౌరులకు పిలుపునిచ్చారు.ఇలాంటి కార్యక్రమాలవల్లని స్వాతంత్ర సమర యోధుల చరిత్ర, అప్పటిఘట్టాలుఇప్పుడున్న భారత పౌరుల విద్యార్థులకు వారికి తెలియజేయడం, స్వాతంత్ర సమరం కొరకు ప్రాణాలను సైతం అర్పించిన వారిని స్మరించుకోవడం వల్ల భారతదేశ స్వాతంత్ర




దినోత్సవంచరిత్రనుకనుమరుగుకాకుండా ఉండాలని, అందుకే హర్ ఘర్ తిరంగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. ర్యాలీలో విద్యార్థులుచే భారత్ మాతాకుజై,వందేమాతరం, జై కిసాన్, జై జవాన్ అంటూ ర్యాలీలో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో ఆయా ప్రైవేట్ పాఠ శాల విద్యార్థులతో పాటు టీచర్లు. భాజపా, జనసేన నాయకులు పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు నాయకులు బిజెపి జిల్లా కార్యదర్శి పోగుల నాగేంద్రబాబు,బిజెపి మండల మాజీ అధ్యక్షుడు ఆంజనేయులు, బిజెపి దళిత మోర్చా జిల్లా నాయకులు రాము, మండల ప్రధాన కార్యదర్శి సుధాకర్ బాబు, మండల కోశాధికారి ఎం శ్రీనివాసులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంక టేష్ నాయక్, మైనారిటీ మోర్చా జిల్లా నాయకులు గౌస్, అక్కులప్ప, హను మంతు రెడ్డి, రాము, తదితరులు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలి

### రాగులపాడు వద్ద పంప్ హౌస్ ను పరిశీలించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ కోరారు. గురువారం అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం రాగులుపాడు గ్రామ వద్ద హంద్రీనీవా లిఫ్ట్ ఇరిగేషన్ (పంప్ హౌస్) ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సంవత్సరం బడ్జెట్లో హంద్రీనీవాకు 3వేల కోట్ల రూపాయలు కేటాయించి హంద్రీనీవా విస్తీర్ణ పనులు చేపట్టడాన్ని హర్షిస్తున్నామన్నారు. హంద్రీనీవా కాలువకు చంద్రబాబు నాయుడు 1995 సంవత్సరంలో శంకుస్థాపన చేశారని 30 సంవత్సరాలు కావస్తున్న ఇప్పటికీ పిల్ల కాలువలు నిర్మాణం జరగకపోవడం వల్ల రైతుల పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. అంతేకాకుండా గాలేరు నగరి వెలుగొండ ప్రాజెక్టులు కూడా ఇప్పటికి పూర్తి కాలేదన్నారు. వెనకబడిన రాయలసీమ, ప్రకాశం జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు సాగునీటిని అందించకుండా వేల కోట్ల రూపాయలుతో పోలవరం



బనకచర్ల ఎత్తిపోతల ప్రాజెక్టు కు ప్రాధాన్యత సరైంది కాదని, ఇది కేవలం కాంట్రాక్టర్ల కోసమేనని రైతులకు ఏమాత్రం ప్రయోజనం లేదన్నారు. పోలవరం ఎత్తు తగ్గించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు.
రాష్ట్రంలో పెండింగ్లో, నిర్మాణ దశలో ఉన్న ప్రాజెక్టులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి పూర్తి చేసిన తర్వాతనే కొత్త ప్రాజెక్టులు చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పెండింగ్ ప్రాజెక్టులకు అధిక నిధులు కేటాయించి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, తాలూకా కార్యదర్శి మల్లికార్జున, పార్టీ నాయకులు సుల్తాన్, సంగప్ప పాల్గొన్నారు.

## కామ్రేడ్ శివన్న కుటుంబాన్ని పరామర్శించిన... సిపిఐ నేత కె రామకృష్ణ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** సిపిఐ నాయకులు దివంగత కామ్రేడ్ శివన్న అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని, ఆయన మృతి పార్టీకి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సిపిఐ పార్టీ నియోజకవర్గ సీనియర్ నాయకులు కామ్రేడ్ శివన్న ఇంటిని గురువారం సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ సందర్శించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కామ్రేడ్ శివన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలో సిపిఐ అభివృద్ధికి కామ్రేడ్ శివన్న చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కేశవరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, నాయకుల సుల్తాన్, సంగప్ప, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ధర్మతేజ

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గురువారం అనుంపల్లి



గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు కేటీ ఈరన్న ఆహ్వానం మేరకు వారి కుమార్తె రాధిక వెడ్స్ రాముల వివాహ వేడుకలో టీడీపీ నాయకుడు ధర్మ తేజ, మండల కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్ప పిఎసిఎస్ లో రైతులకు సమాచార హక్కు చట్టం 2005పై అవగాహన

### పాల్గొన్న అధికారులు, నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల స్థానిక పిఎసిఎస్ కార్యాలయం నందు రైతులకు సమాచార హక్కు చట్టం 2005 మరియు పంటల భీమ పై అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ జిల్లా మేనేజర్ సిద్దేశ్వర్, డివిజనల్ మేనేజర్ నబిరసూల్ మరియు సీఈవో ఎస్ పాండురంగా, ఆవులన్న ఈ సి ఓమల్లికార్జున పాల్గొని కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు సమాచార హక్కు చట్టం 2005 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంటల భీమా పథకం 2025 ముఖ్య ఉద్దేశం తెలిపారు. రైతులు కంది పంటకు ఎకరానికి 80 రూపాయల ప్రీమియం చెల్లించాలని, ప్రీమియం చెల్లించి పంటలు భీమా పొందాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



## రూరల్ బ్యాంకు అధ్యక్షులుగా వాల్మీకి నాగార్జున

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలోని రూరల్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులుగా వానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాల్మీకి నాగార్జున గురువారం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం నియోజకవర్గం శాసనస భ్యులు కాలువ శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి విచ్చేశారు. ఎంతో కాలంగా ఈ ఎన్నికలు నిర్వహణ ఎట్టకేలకు గురువా రం నిర్వహించారు. ముందుగా శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులకు ప్రత్యేకంగా బాణాసంచా పేలుస్తూ ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించి శాలువా కప్పి పులమాలతో అందరినీ సత్కరించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు వాల్మీకి నాగార్జున మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధికి నా వంతు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు. ముఖ్యంగా రైతులు పడుతున్న ఇబ్బందులను అధిగమించి అభివృద్ధి పయనంలో నడిపించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఎస్ కె మల్లికార్జున, కన్వీనర్ లాలెప్ప మాజీ కన్వీనర్ సుదర్శన్, ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు కందూరి చంద్రశేఖర్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ ఆనంద్ రాజులు, వివిధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఇలాగే ఉంటాయి.

### తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి...



**కూడేరు మేజర్ న్యూస్ :**అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి మాట్లాడుతూఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం ఒక్క రోజు ముందుగానే పులివెందుల ప్రాంతప్రజలకు పూర్తిస్వాతంత్రం లభించిందని ఆయన సంతోషాన్ని హర్షం వ్యక్తంచేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థులు మారెడ్డి లతారెడ్డి ముద్దుకృష్ణారెడ్డి గెలుపొందడం పైపులివెందుల ప్రజలకు, ఓటర్ మహాశయులకు ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నిక ప్రజాస్వామ్యబద్ధంగా జరిగిందన్నారు.40 సంవత్సరాల తర్వాత పులివెందుల ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించు కోవడంపైవిధంగా పూర్తి స్వేచ్ఛ స్వాతంత్రం ఇప్పుడు వచ్చిందన్నారు.స్వేచ్ఛగా ఎన్నికల జరిగితేఫలితాలు ఎలా ఉంటాయోఈ ఫలితాల, ద్వారా నిరూపణ తెలిసిందన్నారు. రాష్ట్రంలో అరాచకాలు, దౌర్జన్యాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కొనసాగుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కళ్లెం వేయడం వల్లే ఈరోజు పులివెందుల ప్రాంతంలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల కొనసాగాయని రాష్ట్ర ప్రజల్లో నిరూపణ అయిందన్నారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధిని చూసి పులివెందుల ప్రజలు తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టారన్నారు .కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేసిన కూటమి పార్టీల కార్యకర్తలకు , ఓటు వేసి గెలిపించిన ఓటర్లకుప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎలుగుబంటి దాడిలో సీతాఫలం వ్యాపారికి గాయాలు



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కుందుర్పిలో సీతాఫలం వ్యాపారం చేసుకునే మాల పెన్నుఓబులేష్ గురువారం ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. సీతాఫలం వ్యాపారంతో జీవనం గడుపుకొని మాల పెన్నోబులేశు సీతాఫలాలు కోసం మండల కేంద్రంలోని చిన్న కొండలోకి వెళ్ళాడు. అక్కడే ఉన్న ఎలుగుబంటి అతనిపై దాడి చేయడంతో ఎలుగుబంటి దాడిలో ఆయన తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# అర్బన్ అభివృద్ధే లక్ష్యం



## నా గెలుపు ఓర్వలేక 16 నెలలుగా కుట్రలు

**సంబంధం లేని వివాదాల్లోకి నా పేరు చేర్చడం ఆ సీనియర్లకు తగదు**

**విచారణ జరిపించండి క్లీన్ చిట్ ఇచ్చిన వారవుతారు**

**ఈ దుష్ప్రచారాలకు తగిన మూల్యం తప్పదు**

### ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టమైన వ్యాఖ్యలు

**అనంతపురం, మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందినప్పటి నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో అభివృద్ధి అనుకున్నంత జరగనివ్వకుండా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారని, సంబంధం లేని వివాదాల్లోకి తన పేరు ప్రస్తావనను ఆ సీనియర్లు లాగడం తగదని, చేతనైతే తాను ఎక్కడైనా తప్పు చేసి ఉంటే విచారణ జరిపించండని అందులోని క్లీన్ చిట్ ద్వారా తానేంటో తన నిజాయితీ ఏమిటో ప్రజలందరికీ తెలియజేసిన వారవుతారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత 16 నెలలుగా నాపై చేయని కుట్రలంటూ లేవని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గత కొన్ని రోజులుగా అనంతపురం నగరంలో వార్తల్లో నిలుస్తున్న భూ వివాదాలకు సంబంధించి ఆయన తీవ్రంగా స్పందించారు. నగరంలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా నాతోపాటు నా కుటుంబ సభ్యులను లాగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటివరకు నా పేరు మీద కానీ.. నా కుటుంబ సభ్యుల పేరు మీద కానీ ఒక్క సెంటు భూమి ఈ 14 నెలల కాలంలో కొనలేదన్నారు. చికెన్ షాపులు, వైన్ షాపులు, భూ కబ్జాలు అంటూ నిత్యం ప్రచారం చేయడమే కానీ..ఎక్కడ ఇందులో నిజం లేదన్నారు. నిరూపించలేకపోతున్నారన్నారు. అసలు ఈ వివాదాలు వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలుసునన్నారు...

#### భూ వివాదాల్లో.. నా పేరు అనవసరంగా లాగారు

అనంతపురం నగరంలోని సాయి నగర్ లో అస్రా ఆసుపత్రి వివాదంపై ఎమ్మెల్యే దగ్గుపాటి స్పందించారు. వాస్తవంగా మైనారిటీ కుటుంబం నాకు పరిచయం కూడా లేదన్నారు. ఈ భూ వివాదం లోకి నాతోపాటు నా బావమరిది పేరు ఎందుకు లాగారో అర్థం కాలేదన్నారు. చివరకు పోలీసులు అరెస్టు చేసిన తర్వాతే ఇందులో ఎవరున్నారన్నది తనకు తెలిసిందన్నారు. చెన్నే కొత్తపల్లి, కుంటిమద్ది ప్రాంతాలకు చెందినవారిని పోలీసులు అరెస్టు చేశారన్నారు. ఇందులో నాకు ఈ సంబంధం లేకున్నా శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి వారిని బలవంత పెట్టి నాతోపాటు నా బావమరిది పేరు చెప్పించారన్నారు. శ్రీనివాస్ చౌదరి అనే వ్యక్తి ఎవరు అన్నది అందరికీ తెలుసన్నారు. ఆర్యవైశ్యులకు సంబంధించిన భూ వివాదంలో కూడా నా పేరు లాగారన్నారు. వాస్తవంగా అది రాప్తాడు నియోజకవర్గ పరిధిలో ఉందన్నారు. ఇందులో ఒక సీనియర్ జర్నలిస్టు ఆర్యవైశ్య సంఘానికి చెందిన శబరిని రెచ్చగొడుతూ నా మీద స్పందించాలంటూ కుట్రలు పన్నినట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలు కూడా నా వద్ద ఉన్నాయన్నారు. అలాగే బుడబుక్కల వారి స్థలం వివాదం సంబంధించి కూడా తనకు ఎలాంటి సంబంధం లేదని.. ఇందులో అమర్నాథ్ చౌదరి అనే వ్యక్తికి సంబంధించిందిగా వచ్చిందన్నారు. ఇలా ఎక్కడా తనకు సంబంధం లేకపోయినా తన పేరు లాగుతున్నారని దగ్గుపాటి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్నేహ చికెన్ తో పాటు రేషన్ బియ్యం విషయంలో కూడా మా పేరు లాగారన్నారు. ఇందులో ఒక వ్యక్తి తమ బంధువు అని ప్రచారం చేశారని.. అయితే ఆ వ్యక్తిని తాను ఇప్పటివరకు మా ఇంటి మెట్లు కూడా ఎక్కనివ్వలేదని దగ్గుపాటి స్పష్టం చేశారు. స్నేహా చికెన్స్ ఆడియో వెనుక ఎవరున్నారనది నాలుగో పట్టణ పోలీసులే తేల్చారన్నారు. యాడికి, యల్లనూరు వంటి ప్రాంతాల్లో ఎవరికి బంధం ఉందో తెలుసన్నారు. నాకు భూకబ్జాలు కానీ లేదా ఇతర వ్యవహారాలతో ఎందుకు సంబంధం ఉంటుందని ప్రశ్నించారు. దేవుడు దయవల్ల ఆర్థికంగా బాగా ఉన్నానని.. పరిశ్రమలు కూడా నడుపుకుంటున్నానన్నారు. తన వద్ద 2000 మంది పనిచేస్తున్నారన్నారు. మొదటి నుంచి విలువలతో బ్రతుకుతున్నానని.. కానీ ఇప్పుడు ఇలాంటి ఆరోపణలు చేయడం బాధాకరమన్నారు. చివరకు నా ఇంట్లో ఉండే బావమరిది అశోక్ ను కూడా ఈ వివాదాల్లోకి లాగారన్నారు. ఏ సంబంధం లేకపోయినా అశోక్ పేరు బయటికి తీస్తున్నారన్నారు. చివరకు డ్రంక్ అండ్ డ్రైవ్ లో కూడా నా బంధువులు వసూలు చేస్తున్నారంటూ ప్రచారం చేస్తున్నారంటే వారు ఎంత నీచ స్థాయికి దిగజారారో అర్థమవుతుందన్నారు. వాస్తవ పరిస్థితి ఇలా ఉంటే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ లాంటి వారితో కూడా నాపై ఆరోపణలు చేయించారన్నారు. రామకృష్ణ అంటే నాకు చాలా గౌరవమని... మంచి పరిచయాలు కూడా ఉన్నాయన్నారు. అయితే వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో కొందరు చెప్పిన మాటలు విని ఇలా వ్యక్తిగతంగా విమర్శలు చేయడం సరికాదన్నారు. మీ పార్టీ వారిచేత కూడా విచారణ చేయించుకుని నేను తప్పు చేసి ఉంటే ప్రశ్నించవచ్చని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు...

#### ఆ సీనియర్ నాయకునిలా... నేను కుట్రలు చేయలేను

ఇటీవల ఓ సీనియర్ నాయకుడు అనంతపురం నగరంలో జరుగుతున్న భూ వివాదాలకు సంబంధించి విచారణ చేయించి ఆధారాలతో ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఫిర్యాదు చేస్తానని చెప్పారని.. దీనిని నేను స్వాగతిస్తున్నానని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. వారు వాస్తవంగా విచారణ చేస్తే అసలు విషయాలు బయటకి వస్తాయన్నారు. నాకు కూడా క్లీన్ చిట్ ఇచ్చిన వారవుతారని ఎమ్మెల్యే అన్నారు. ఆ సీనియర్ నాయకుడిలా నేను చైర్మన్ గా ఉన్నప్పుడు సొసైటీల పేరుతో అక్రమాలు, 08 భూముల రిజిస్ట్రేషన్ లు చేయించుకోలేదన్నారు. ఆయనలాగా గొడవలు పెట్టి తాళిబొట్లు తెంచలేదని, నాయకుల మధ్య వివాదాల సృష్టించడం నాకు రాదన్నారు నాలుగు యూట్యూబ్ చానల్స్ ను పెట్టుకుని నిత్యం తనపై దుష్ప్రచారం చేస్తూనే ఉన్నారన్నారు గతంలో రహంతుల్లా ఎలా చనిపోయారో అందరికీ తెలుసునని, అలాగే మహాలక్ష్మి శ్రీనివాసులుని ఎవరు ఓడించారో కూడా ప్రజలందరికీ తెలుసన్నారు. సదరు నేత బీఫాంలు ఎలా తెచ్చుకుంటారో కూడా రాజకీయ వర్గాల్లో అందరికీ సుపరిచితమేనన్నారు. చివరకు నా పుట్టినరోజకి ఫ్లెక్సీలు కట్టినా.. ఓర్వలేక స్టోర్ డీలర్లతో డబ్బులు వసూలు చేయిస్తున్నారని సాక్షి పత్రికలో రాయించారన్నారు. ఇలాంటి తెలివితేటలని ఆ నాయకునికే ఉన్నాయన్నారు. నేను ఎక్కడో ఆస్ట్రేలియాలో ఉన్నా కూడా నాపై కుట్రలు జరుగుతూనే ఉంటాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ఒకింత ఆవేదన వ్యక్తం చేశారు. తాను ఎక్కడ అనంతపురంలో బలంగా నిలబడిపోతానోనన్న ఆందోళన వారిలో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ దయవల్ల నాకు ఎమ్మెల్యే టికెట్ వచ్చిందని.. ప్రజలు కూడా ఆశీర్వదించి గెలిపించారన్నారు. తాను రాప్తాడు నియోజకవర్గం నుంచి వచ్చానని, అయితే ఇక్కడ మరొక వ్యక్తి పోటీ చేయకూడదా అంటూ సీనియర్ నాయకుడిని ప్రశ్నించారు. వారి రాజకీయ స్వలాభం కోసం నాపై దుష్ప్రచారాలు చేస్తుంటే మా పార్టీ నాయకులు జిల్లా అధ్యక్షుడికి ఫిర్యాదు చేశారన్నారు. పార్టీలో ఎవరైనా క్రమశిక్షణ దాటితే కచ్చితంగా సీనియర్, జూనియర్ అంటూ ఏమీ ఉండవని.. వారిపై చర్యలు తీసుకుంటారన్నారు. ఇలాంటి వివాదాల్లోకి లాగుతారని చివరకు నా సొంత తమ్ములను కూడా అనంతపురం వైపు రానివ్వలేదన్నారు. వారు ఎన్నికల వరకు మాత్రమే నాకోసం పని చేశారని.. ఆ తర్వాత వారు ఎలా ఉంటారో కూడా ఇక్కడ ప్రజలెవరికీ తెలీయదన్నారు. కానీ ప్రతిసారి నాతోపాటు నా కుటుంబ సభ్యులపై ఇలా ఆరోపణలు చేయడం సరైనది కాదన్నారు. ఇకనుంచి అయినా ఇలాంటివి మానుకోకపోతే చట్టపరంగా ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. అలాగే ఇలాంటి కుట్రలు చేస్తున్న వారు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని అది కూడా కాలమే నిర్ణయిస్తుందని ఘాటుగా వ్యాఖ్యానించారు.

## మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బిజెపి రామాంజినమ్మ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గా బిజెపి మహిళ నాయకురాలు బోయ రామాంజనమ్మ ను నియమించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. తన ఎన్నికకు సహాయా సహకారాలు అందించిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గోరంట్ల మోహన్ శేఖర్, వైద్య విద్య కుటుంబ ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, బీసీ సంక్షేమం మరియు చేనేత పరిశ్రమల శాఖ మంత్రి సవితమ్మ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నాకు సంపూర్ణం సహకారం అందించిన మండల బిజెపి టిడిపి నాయకులు, కార్యకర్తలకు రామాంజనమ్మ ధన్యవాదములు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండలం పాళ్లూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మాజీ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ దండా వెంకటేషులు ఆహ్వానం మేరకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ పద్మావతి గోవిందరాజుల కళ్యాణ మంటపంలో జరుగుతున్న వారి కుమార్తె సరిత వెడ్స్ మంజునాథ్ చౌదరిల వివాహ వేడుక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ పతాక ఆవిష్కరణకు హాజరు కావాలని పిలుపు

### సమన్వయకర్త తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త, మాజీ ఎంపీ, ప్రస్తుత పిసిఎ సభ్యులు, తలారి రంగయ్య పట్టణంలో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయం వద్ద ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం వేడుకలు శుక్రవారం ఉదయం 8గంటలకు వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయం దగ్గర మన మువెన్నెల జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరుగుతుంది. కావున మున్సిపాల్ చైర్మన్, ఎంపీపీలు, జడ్పిటిసిలు, వైఎస్ఆర్సిపి పార్టీ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, అందరూ తప్పకుండా హాజరు కావాలని కోరుచున్నాము.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పెద్దయ్య



పుట్లూరు,మేజర్ న్యూస్ : పుట్లూరు మండల సిపిఐ మండల కార్యదర్శిగా పని చేస్తున్న డి.పెద్దయ్య సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గా ఏంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ జిల్లా 25వ మహాసభలలో తనకు జిల్లా కార్యవర్గ సభ్యులుగా అవకాశం కల్పించిన సిపిఐ రాష్టకార్యదర్శి రామకృష్ణ, రాష్ట కార్యవర్గ సభ్యులు జగదీష్,జాన్సన్ బాబు,సిపిఐ జిల్లా కార్యదర్శి పాల్యం నారాయణస్వామి,జిల్లా సహాయ కార్యదర్శులు మల్లికార్జున,రాజారెడ్డి, పూర్వపు సిపిఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ మరియు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘం నాయకులకు ప్రత్యేక కృతజతలు తెలియజేశారు. పార్టీ అధిష్టానం తనకు అప్పగించిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించడంతో పాటు ప్రజా,రైతు సమస్యలపై ఉద్యమిస్తామని తెలియజేశారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే జేసీ



తాడిపత్రి మేజర్ న్యూస్: శ్రీకాకుళం జిల్లా సింగుపురం గ్రామంలో ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి వ్యక్తిగత సహాయకుడు కుమార్ వివాహ వేడుక కు గురువారం హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## క్షయ వ్యాధిగ్రస్తులకు సరుకులు పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్: కదిరి పట్టణంతో పాటు రూరల్ పరిధి లో క్షయ వ్యాధితో బాధపడుతూ మందులు వాడుతున్న వారికి గురువారం కదిరి ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, మెడికల్ ఆఫీసర్ మోనాలిసా, లక్ష్మి, డాక్టర్ అశోక్ ఆధ్వర్యంలో సంగూ హైటెక్ హైటెక్ ఏపీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు నిత్యవసర సరుకులు అందజేశారు. టీవీ వ్యాధిగ్రస్తులు బలమైన పౌష్టికాహారం తీసుకో వాలన్న ఉద్దేశంతో కందిపప్పు వేరుశనగ విత్తనాలు, శనగలు, గోధుమ పిండి, రాగి పిండి తదితరాలను పంపిణీ చేయడం జరిగింద న్నారు. కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ శ్రీనివాసులు, పద్మా వతి, ల్యాబ్ టెక్నీషియన్ శిరీష పాల్గొన్నారు.

## విందులో పాల్గొన్న వైయస్సార్సిపి మాజీ ఉపముఖ్యమంత్రి



తాడిపత్రి, మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలోని వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఫయాజ్ బాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విందులో వైఎస్ఆర్సిపి మాజీ ఉపముఖ్యమంత్రి అంజాద్ భాష పాల్గొన్నారు. అనంతరం ఫయాజ్ భాషతో తాడిపత్రి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న పలు రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

అనంతపురం, మేజర్ న్యూస్ : ఇండిపెండెన్స్ డే సందర్భంగా అనంతపురం అర్బన్‌లో మంగళ కాలనీ 1 అంగన్వాడి కార్యకర్త జమున, అంగన్వాడీ హెల్ప్ శ్యామల వారి సెంటర్ నందు ఇండిపెండెన్స్‌డే సెలబ్రేషన్ చేయడం జరిగింది ప్రీస్కూల్‌కు వచ్చి పిల్లల తల్లిదండ్రుల సహకారంతో రకరకాల వేషధారణతో పిల్లలను అలరించారు, వివిధ వేషధారణ (ఝాన్సీ లక్ష్మీబాయి మిలిటరీ ఆఫీసర్ నెహ్రూ అబ్దుల్ కలాం భగత్ సింగ్, సరోజినీ నాయుడు) లతో పిల్లలు ఎంత సంతోషంగా ఇండిపెండెన్స్ డే ని సెలబ్రేట్ చేశారు.



# ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ అందించడమే ప్రభుత్వ లక్ష్యం





### – ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

హిందూపురం మేజర్ న్యూస్:– ప్రతి ఇంటికి సోలార్ విద్యుత్ అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ పేర్కొన్నారు. బాలకృష్ణ హిందూపురం నియోజకవర్గం లో రెండు రోజులు పర్యటనలో భాగంగా గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా టీడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు బాలకృష్ణకు స్వాగతం పలకడానికి బాగేపల్లి టోల్ ప్లాజా దగ్గర వేచి ఉండి పుష్ప గుచ్ఛాలు, పూల మాలలు అందిండి శాలువాలతో సత్కరించారు. ఆ తర్వాత చిలమత్తూరులో యం.జె.పి గురుకుల పాఠశాలలో కొత్తగా నిర్మించిన లాబ్ లు మరియు విద్యార్థినుల వసతి గృహాల ప్రారంభోత్సవం చేశారు. అనంతరం హిందూపురం మండలం పూలకుంట గ్రామంలో సూర్యఘర్ పథకం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సోలార్ ద్వారా విద్యుత్ ప్రతి ఇంటికి అందించాలని సంకల్పించాయన్నారు. ఒక కిలో వాట్ అయితే రూ.30,000 రెండు కిలో వాట్ల విద్యుత్ కైతే రూ .50,000 మూడో కిలో వాట్ల విద్యుత్తు కైతే రూ. 78,000 సబ్సిడీ కూడా అందిస్తున్నాయని దీనితోపాటు రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు అయితే రూ.20,000 ఎస్సీ ఎస్టీలకు కూడా సబ్సిడీలను అందిస్తుందని ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం రూ .75,000 కోట్లు ఇస్తుందన్నారు. దీంతోపాటు కాలుష్య నివారణ కూడా జరుగుతుందన్నారు. అదేవిధంగా వినియోగదారులు వాడుకొని మిగల విద్యుత్తును మరల ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దీనికిగాను ఒక యూనిట్ కు రూ .2.90 పైసలు వినియోగదారులకు విద్యుత్ శాఖ చెల్లిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో మంచి అవకాశాలను అందిస్తుందని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం మధ్యాహ్నం ఎమ్మెల్యే నివాసంలో హిందూపురం నియోజకవర్గంలో చెరువులు నింపడానికి తీసుకోవాల్సిన చర్యలపై యచ్.యన్.యస్.యస్ అధికారులు, ఇంజనీర్లతో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. అదే విధంగా సూరప్ప కుంట సుందరీకరణ గురించి జిల్లా ఫారెస్ట్ అధికారులతో సమీక్షించారు. రెవిన్యూ సమస్యలపై రెవిన్యూ అధికారులతో సమీక్షించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ నియోజక వర్గం అభివృద్ధికీ, ప్రజల సమస్యలు పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి. ఇ రమేష్ కుమార్, తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప ,ఎమ్మెల్యే వ్యక్తిగత సలహాదారులు శ్రీనివాసులు, పి ఎ లు వీరయ్య, బాలాజీ, జె. వి. అనిల్ కుమార్, ప్రియా గంగాధర్, తెలుగు మహిళలు, అధికారులు కుటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తది తరులు పాల్గొన్నారు.

# పులివెందులలో ప్రజా విజయం

### – జడ్పీటీసీ గెలుపు పై..టిడిపి జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ హర్షం

కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో టీడీపీ ప్రజా విజయం సాధించిందని శ్రీ సత్య సాయి జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్ గురువారం ప్రకటన లో హర్షం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ ఉప ఎన్నికల ఫలితాలపై ఆయన మాట్లాడుతూ గత ముప్పై ఏళ్లుగా పులివెందులలో ప్రజ లు స్వేచ్ఛగా బయట కు పోలింగ్ బూతుకు వచ్చి ఓటు హక్కును వినియోగించు కోలేదని, ఈ నెల 12 తేదీన జరిగిన జరిగిన జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజా స్వామ్య పద్ధతి లో జరగటంతో టిడిపి పార్టీ అభ్యర్థులు పులివెందుల జడ్పిటిసి అభ్యర్థి లతా రెడ్డి, ఒంటి మిట్టలో ముద్దుకృష్ణ మారెడ్డి లు గెలుపు సాధించారని అన్నారు.



ఈ ఎన్నికల ఫలితాల పై వైసీపీ అధ్యకులు జగన్ రెడ్డి కి , వైసీపీ నాయకులు, కార్యకర్తలు నిద్ర పట్ట దన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్‌లు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ తెలుసుకొని ప్రజలు తెలుగు దేశం పార్టీ ఓట్లు వేసి గెలిపించారన్నారు. ఎన్నికల సమయంలో చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికే కూటమి ప్రభుత్వం పూర్తి చేసిందని.. నేడు మహిళలకు ఉచిత బసు ప్రయాణం కూడా ముఖ్యమంత్రి ప్రారం భిస్తున్నారని తెలిపారు.

## నిత్యసురభి సేవలు అభినందనీయం...



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : పేదలకు అన్నదానం, నిత్యవసర సరుకుల పంపిణీ, అవసరంలో ఆర్థిక సహాయం అందిస్తున్న నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం సేవలు అభినందనీయమని షిరిడి సాయి అన్న వితరణ ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం ఆధ్వర్యంలో చైర్పర్సన్ డాక్టర్. ఎస్. నిర్మల మురళి చేతుల మీదుగా గురువారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పేదలకు అన్న దానం చేశారు. ట్రస్ట్ సభ్యులు బండి నాగలక్ష్మి జ్ఞాపకార్థము వారి కుమార్తె వారి జానకి అల్లుడు శివయ్య మనవరాలు సుష్మా, శోభ మరియు ముత్యాలప్ప వారి కుటుంబ సభ్యుల సహకారంతో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా షిరిడి సాయి అన్న వితరణ ట్రస్టు వారు నిర్మలమురళిని అభినందించి తమ సంస్థ తరఫున వడిబియ్యం పెట్టారు. నిర్మలమురళి వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిర్మలమురళి మాట్లాడుతూ నిత్యం ఏదో ఒక రూపంలో పేదల ఆకలి తీర్చడం ఆనందంగా ఉందన్నారు. వీలున్న ప్రతి ఒక్కరూ పేదలకు సేవ చేయాలని కోరారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, మణిదీప్, భవాని తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణపై చౌకబారు విమర్శలను సహించం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటప్రసాద్ అనుచరులు చేసిన చౌకబారు విమర్శలను సయించమని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు హెచ్చరించారు. గురువారం స్థానిక సిపిఐ నగర కార్యాలయం లో ఆయన విలేకరుల సమావేశంలో సిపిఐ నగర సహాయ కార్యదర్శి బి. రమణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సంతోష్ కుమార్‌తో కలిసి మాట్లాడుతూ అనంత నగరంలో జరుగుతున్న సిపిఐ జిల్లా మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అనంతపురం నగరంలో ఎమ్మెల్యే వెంకట ప్రసాద్ పేరుతో భూకబ్జాలు, అక్రమ వసుళ్ళు, దందాలు, బెదిరింపులతో సామాన్య ప్రజలు భయాందోళనలో ఉన్నారని విమర్శలు చేశారన్నారు. వీటిపై సమాధానం చెప్పకుండా టిడిపి నాయకులు రామకృష్ణపై , సిపిఐపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైంది కాదని, సిపిఐ చేసిన పోరాటాల చరిత్ర ఒకసారి గుర్తుంచుకోవాలన్నారు. రామకృష్ణ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే అనంతపురం నగరంలో వేలమంది పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. దగ్గుబాటి వెంకటప్రసాద్ అనుచరుల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా... సిపిఐ బాధితులకు అండగా పోరాడుతుందని తెలిపారు.



# వైయస్ జగన్‌తో అశీర్వాదం తీసుకున్న మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల/బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని కలిసి శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అశీర్వాదం తీసుకున్నారు.ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి తనయుడు ప్రణయ్ రెడ్డి వివాహ వేడుకకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి జగన్ మోహన్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలసి మొక్కను అందజేశారు.ఆయన పద్మావతిని అశీర్వదించడం జరిగింది.ఈ విషయం కాస్తా శింగనమల నియోజకవర్గ రాజకీయాలలో వేడి పుట్టిస్తున్నదని చెప్పవచ్చును.2024 ఏన్నికల నుంచి మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఏక్కడ రాజకీయ సమావేశాలలో కన్పించడం లేదు.ఉన్నట్లుండి వైయస్ జగన్ ని వివాహ వేడుకలలో మర్యాద పూర్వకంగా కలవడం ఆయన పద్మావతిని ఆశీర్వదించడంతో ఆమె అభిమానులలో పద్మావతి రాజికీయాలలోకి రీఏంట్రీ ఇస్తున్నారనే సంకేతాలను తెలియజేస్తున్నారు.మరీ ఏమి జరుగుతుందో వేచీ చూడాల్సిందేనని నియోజకవర్గ ప్రజలు చర్చించుకుంటున్నారు.

# వ్యక్తి ఆత్మహత్య



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : అనంతపురం నగరంలోని వన్ టౌన్ పరిధిలో వెంకటేశ్వర నగర్ లో నివాసముండే పురుషోత్తం (35)తన ఇంటిలో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మధ్యాహ్నం ఇంటికి వచ్చిన భార్య నిర్ఘాంతపోయి స్థానికంగా ఉన్న పోలీసులకు సమాచారం అందించారు వన్ టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు .బాడిని పోస్టుమార్టం నిమిత్తం అనంతపురం సర్వజన ఆసుపత్రికి తరలించారు .చనిపోయిన పురుషోత్తం, కి గతంలోనే పెళ్లయిందని ఇద్దరు పిల్లలు ఉన్నారని, తర్వాత భార్యతో విడిపోయి ,వేరే మహిళతో సహజీవనం చేస్తున్నాడని, ఆ ఇంట్లోనే ఇప్పుడు చనిపోయినట్లు పోలీసులు తెలియజేశారు

# ల్యాబ్, వసతి గృహాలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే బాలయ్య



చిలమత్తూరు, మేజర్ న్యూస్: చిలమత్తూరు మండ లం టేకులోడు యంజే పీ పాఠశాల ఆవరణం లో రూ. 8 కోట్ల 60 లక్షలతో నూతనంగా నిర్మించిన ల్యాబ్ ను, వసతి గృహాలను గురువారం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణ మాట్లాడుతూ ఇన్నేళ్లు పులివెందుల ఎన్నికలు అప్రజాస్వామ్యంగా జరిగాయి.. ప్రస్తుతం ప్రజాస్వామ్య బద్దంగా పులి వెందుల ఎన్నికలు జరగాయన్నారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పులివెందుల ప్రజలకు స్వాతంత్రం వచ్చిం దన్నారు.ఇన్నాళ్లకు పులివెందుల ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుని స్వతం త్రంగా అభ్యర్థులు తమ ఓట్లను వినియోగించుకున్నారు. నామినేషన్ వేయడానికి భయపడే ప్రజలు నేడు స్వచ్ఛం దంగా నామినేషన్లు వేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్య కర్తలు, అధికారులు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే బాలకృష్ణ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని టేకులోడు గురుకుల పాఠశాలలో గురు వారం ఎమ్మెల్యే బాల కృష్ణ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు చెక్ అందచేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా1033 స్వయం సహాయ సంఘాలకు,4672 మంది సభ్యురాళ్లకు గాను 46 కోట్ల, 70 లక్షల చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే బాల య్యకు మహిళలు రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.




# పులివెందులలో టిడిపి విజయం ప్రజాస్వామ్య విజయం...

**– ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**



శింగనమల,మేజర్ న్యూస్ : పులివెందుల మండల జెడ్పీటీసీ ఏన్నికలలో టిడిపి విజయం ప్రజాస్వామ్య విజయంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని తొక్కి, నియంత పాలన పులివెందులలో చేసిందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలు స్వేచ్ఛగా ఉండేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు.పులివెందుల రూరల్ మండలంలోని అచ్చువెల్లి గ్రామంలో దళిత కాలనిలో జెడ్పిటిసి ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పార్టీలు చూడకుండా, మాజీ ముఖ్యమంత్రి జగన్ నియోజకవర్గం అని ఆలోచించకుండా ప్రతి ఒక్కరికి, ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని గ్రామస్థులు పేర్కొన్నారని ఎమ్మెల్యే గుర్తు చేశారు.30 సంవత్సరాల తర్వాత స్వేచ్ఛగా ఓటు వేసిన ప్రజలు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎన్నడూ లేని విధంగా జెడ్పిటిసి ఎన్నికల్లో టిడిపి కైవసం చేసుకోవడంతో నూతన తరానికి కొత్త అడుగులు పడుతున్నాయని అన్నారు. పులివెందులలోనే జెడ్పిటిసి కైవసం చేసుకోవడంతో వైయస్సార్సీపి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డికి చేదు అనుభవం కలగడం, గెలుపుని జీర్ణించుకోలేక రాష్ట్ర ప్రజలను రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే వైసీపీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేసే విధంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలియజేశారు. పులివెందుల రూరల్ జెడ్పిటిసిగా ఎన్నికైన మా రెడ్డి లతా రెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పిటిసి ఎన్నికల విజయం కోసం కృషి చేసిన అందరికీ పేరు పేరు న ధన్యవాదాలు తెలిపారు.

# మట్టి వినాయకుడిని పూజించాలి..

**– పర్యావరణాన్ని పరిరక్షించాలి..**



పుట్టపర్తి. మేజర్ న్యూస్: వినాయక చతుర్థి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించాలని పర్యావరణాన్ని పరిరక్షించాలనిశ్రీ సత్య సాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారము కలెక్టర్ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన వినాయక చతుర్థి సందర్భంగా జిల్లా పర్యావరణ అనుకూల వినాయక చవితి అవగాహన కార్యక్రమంలో భాగంగా సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకుందాం అనే కరపత్రాలను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భం గా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వినాయక చవితి విశిష్టతను కాపాడేందుకు అందరూ సమష్టిగా కృషి చేయాలన్నారు. సహజ రంగులతో చేసిన మట్టి ప్రతిమలతో పర్యావరణ అనుకూల వినాయక చవితిని జరుపుకోవాలన్నారు. వినాయక చవితి పండుగను సుస్థిరం గా, పర్యావరణానికి అనుకూలంగా జరుపుకోవాలని, చెరువులు మరియు జల వనరులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గిద్దాం లేదా పూర్తిగా మానేయాలన్నారు. మట్టితో చేసిన ప్రతిమలను వాడాలని, విగ్రహాల తయారీకి సహజసిద్ధమైన రంగులను ప్రకృతిలో లభ్యమయ్యే పత్తి, నారా వంటి పదార్థాలను వినియోగించా లన్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, విగ్రహాల వాడకం నిషేధించబడిందని, పిఓపి లో హానికరమైన రసాయనాలు నీటి కాలుష్యానికి దారితీ స్తాయని, నీటి వనరుల కాలుష్యాన్ని నివారించడానికి పర్యావరణ అనుకూలమైన (క్లే) గణేష్ విగ్రహాలను మాత్రమే ఉపయోగించాల న్నారు. సుప్రీంకోర్టు, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆదేశాలకు అనుగుణంగా విగ్రహాల తయారీ, నిమజ్జన కార్యక్రమం జరగాలని సూచించారు. వినాయక మండపాలకు అనుమతులు జారీ చేసేటప్పుడు, విగ్రహాల ఏర్పాటు సమయంలో కూడా రెవెన్యూ డిపార్ట్మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పంచాయతీ డిపార్ట్మెంట్, అగ్నిమాపక శాఖ, విద్యుత్ శాఖ, పోలీసు డిపార్ట్మెంట్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి జారీ చేసిన సవరించిన మార్గదర్శకాలను అనుసరించాల న్నారు. ఆయా ఆర్డీవోలు వారివారి పరిధిలో పీస్ కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ లు, మున్సిపల్ కమిషనర్లు, డిఇఒ, డిఎఫ్ఒ , ఏపిపిసిబి అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# చెరువు ఆయకట్టు అధ్యక్షులకు ఇరిగేషన్ ఏఈ హుకుం జారీ



అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు ఇరిగేషన్ ఏఈ భార్గవ్ నేతృత్వంలో చెరువు ఆయకట్ట అధ్యక్షులతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ తో చెరువు అభివృద్ధి భూగర్భ జలాల పెంపకంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చెరువు అభివృద్ధి కార్యక్రమాలపై మండలంలో 24 చెరువులకు గాను కేవలం 7 చెరువులకు చెరువు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు కావడం జరిగిందని అది కూడా బయటివారు చర్చించుకుంటే తెలిసింది అంటూ ఆ నిధుల పై కనీస అవగాహన చెరువు ఆయకట్ట అధ్యక్షులకు మరియు ఉపాధ్యక్షులకు తెలుపకుండా వంటేద్దు పాలన అధికారిగా నేను చెప్పింది వినాలి అంటూ తమదైన శైలిలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వెళ్లిపోవడం పై చెరువు ఆయకట్ట సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు కనీస వివరాలు ఎవరిని అడగాలి అంతుచిక్కని స్థితిలో ఉన్నామని చర్చించుకోవడం గమనార్హం. ఈ విషయంపై తగు ఉన్నతాధికారులు చొరవ తీసుకొని మండల వ్యాప్తంగా ఉన్న చెరువు ఆయకట్ట సంఘాల అధ్యక్షులు మరియు ఉపాధ్యక్షులు కూటమి ప్రభుత్వ కమిటీ నాయకులకు కనీస అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చెరువు ఆయకట్ట సంఘం అధ్యక్షులు అధ్యక్షులు ఉపాధ్యక్షులు గురు సిద్ధప్ప, నరసింహామూర్తి, అశ్వతప్ప, వీర మల్లప్ప, హనుమంతరాయ, వీర కేతరాయప్ప, మధుసూదన్, శివరామప్ప, శేఖర్, శివన్న, తిప్పేస్వామి, జయరామప్ప, తమ్మడేపల్లి నరసింహామూర్తి, బసవే గౌడ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంకు వ్యతిరేకంగా రాష్ట్ర కాంగ్రెస్ ఎందుకు మాట్లాడదు?



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మిత్ర పక్ష డబుల్ ఇంజన్ సర్కారు పై "ఓట్ చోర్" అంటూ పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీ.... రాష్ట్రంలో మాత్రం అధికారంలో ఉన్న టీడీపీ, బీజేపీ డబుల్ ఇంజన్ కూటమి పార్టీలకు పరోక్ష మద్దతు ఇస్తున్నారా? అనే అనుమానం కలుగుతుందని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హాబీబుల్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.దేశం లో అక్రమ ఎన్నికల గురించి ఆందోళనలు చెందే కాంగ్రెస్ పార్టీ రాష్టంలో వచ్చే సరికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, వామపక్షాల నేతలు ఇక్కడ ఎన్నికల్లో జరుగుతున్న అన్యాయం గురించి మాట్లాడక పోవడం ఏమిటని ప్రజలు అడుగుతున్నారన్నారు. ప్రస్తుత పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పి టీసీ ఉప ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాలలో ఏజెంట్లు లేకుండా ఏక పక్షంగా ఎన్నికలు కూటమి ప్రభుత్వం జరుపుకోవడం అప్రజాస్వామిక అరాచకాల గురించి కాంగ్రెస్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు, వామపక్షాల నాయకులు ఖండించక పోవడం చూస్తుంటే రాష్ట్రంలో రాష్ట్రంలో పరోక్షంగా బాబు బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారుకు లోపాయకారి మద్దతు ఉందా అనే అనుమానం ప్రజలకు కలుగుతోందన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు ప్రజా సమస్యలపై కేవలం వైఎస్ ఆర్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పోరాటం చెయ్యడం తప్ప ఇతర ప్రతిపక్ష పార్టీలు ఎటువంటి స్పందన లేక పోవడం శోచనీయమని పేర్కొన్నారు.

## అనంతపురము ఇన్‌చార్జి ఏఎస్ డబ్ల్యూఓగా రాము నాయక్ బాధ్యతల స్వీకరణ



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అనంతపురం డివిజన్ ఇన్చార్జ్ ఏఎస్ డబ్ల్యూ గా రాము నాయక్ గురువారం స్థానిక డివిజన్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏ ఎస్ డబ్ల్యూ ఓగా పనిచేస్తున్న దామోదర్ రెడ్డి అన్నమయ్య జిల్లాకు డిఎస్ డబ్ల్యూ ఓగా పదోన్నతి పై వెళ్లారు. దీంతో ఖాళీగా ఏర్పడిన అనంతపురం డివిజన్ ఇన్ చార్జ్ ఏఎస్ డబ్ల్యూ ఓగా బుక్కరాయసముద్రం హాస్టల్ గ్రేడ్ 1 వార్డెన్ రాము నాయక్ కు ఇన్చార్జి బాధ్యతలను అప్పగిస్తూ సాంఘిక సంక్షేమ శాఖ డిడి కుష్బూ కొఠారి ఉత్తర్వులు ఇచ్చారు. దీంతో రాములు నాయక్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రాము నాయక్ కు డివిజన్ పరిధిలోని వార్డెన్లు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. రాము నాయక్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని వార్డెన్లు, ఉద్యోగులను సమన్వయం చేసుకొని విధి నిర్వహణలో అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.

## అంధుల పాఠశాలలో చిన్నారి కింజా పుట్టినరోజు వేడుకలు

పరిగి మేజర్ న్యూస్: మండలంలోని కోడిగెనహల్లి పంచాయతీలో అంధుల పాఠశాలలో గురువారం అక్కడ ఉన్న విద్యార్థులతో మధ్యనా పరిగికి చెందిన టీడీపీ నాయకులు నాసిర్ కుమార్తె కింజా పుట్టినరోజు సందర్భంగా ఉదయం టిఫిన్ అందించారు, అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ గోవింద్ రెడ్డి బాలాజీ చంద్రశేఖర్ వెంకటేష్ రంగనాథ్ చంటి పాల్గొన్నారు. అక్కడున్న విద్యార్థులు కింజా కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



# స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్

**శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నేడు జరిగే స్వాతం త్ర్య దినోత్సవ వేడుక ల నిర్వహణ ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అధికారులను ఆదేశిం చారు. ఈ నెల 15 న జరుగనున్న 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్క రించుకుని స్థానిక పోలీస్ పరేడ్ మైదా నంలో జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రత్న, జేసి అభిషేక్ కుమార్ లతో కలసి జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా మైదానంలో జరుగు తున్న పనుల గురించి ఆరా కలెక్టర్ తీశారు. వేదిక, డెకరేషన్, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్, సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి ప్రజలకు తెలియజేసే



విధంగా వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా శకటాల ప్రదర్శన, స్టాల్స్ ఏర్పా ట్లు తదితర అంశాలపై అధికారులకు కలెక్టర్ తగు సూచనలు జారీ చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర బిసి, సంక్షేమ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పాల్గొని జాతీయ పతా కావిష్కరణ గావిస్తార ని తెలిపారు. ప్రజ లందరూ ఈ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ప్రజా ప్రతి నిధులు, జిల్లా ప్రజలు, విద్యార్థులు, స్వాతంత్ర్య సమర యోధులు హాజరు కానున్న ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో పని చేయా లని కలెక్టర్ ఆదేశిం చారు. ఈ కార్యక్రమం లో పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ, డిఇఓ కృష్ణయ్య, సమగ్ర శిక్ష పీడి దేవరాజ్, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొ న్నారు.

### నెలాఖరులోగా ఉపాధి హామీ

# పెండింగ్ బిల్లులు వచ్చేలా చూడండి

### – పంచాయతీ రాజ్ అధికారులు, ఎంపీడీఓలకు ఎమ్మెల్యే సునీత ఆదేశం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: గత వైసీపీ ప్రభుత్వంలో కక్షపూరితంగా ఆపిన ఉపాధి హామీ బిల్లులు త్వరితగతిన వచ్చేలా చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనం తపురంలోని తన క్యాంప్ కార్యాల యంలో పంచాయ తీరాజ్ ఎస్.ఈ, డ్వామా పిడి, రాప్తాడు నియోజకవర్గ అధికారులు, ఎంపీడీఓలు, ఇంజనీరింగ్ అధికారు లతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి హామీ పనుల పురోగతి, 2014-19 మధ్య కాలంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్ లో ఉండటం తదితర వాటిపై చర్చించారు. కొన్ని నియోజకవర్గాల్లో ఇప్పటికే పెండింగ్ బిల్లులు



మంజూరవుతున్న అంశాల గురించి ఎమ్మెల్యే సునీత ప్రస్తావించారు. ఇప్పటికే ప్రతిపాదనలన్నీ పంపామని.. పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపులకు అనుమతులు వచ్చాయని వివరించారు. గత వైసీపీ ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్న బిల్లులు సుమారు రూ. 5కోట్ల వరకు ఉంటాయన్నారు. వీటిలో రూ. 97లక్షల వరకు జనవరి నెలలో చెల్లింపులు చేశామన్నారు. ప్రస్తుతం రూ. 4.03కోట్ల రూపాయల బిల్లుల చెల్లింపులకు అనుమతులు వచ్చాయన్నారు. ఈ నెలఖరులోపు సంబంధిత వ్యక్తుల ఖాతాల్లోకి జమ అవుతాయని అధికారులు వివరించారు. గత వైసీపీ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించి బిల్లులు ఆపిందని ఎమ్మెల్యే సునీత అన్నారు. దీని వలన పనులు చేసిన వారు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ఈ నెలఖరు లోపు మొత్తం చెల్లింపులు చేసేలా చూస్తామన్నారు. ఈ ఏడాదిలో జరిగిన పనులకు కూడా బిల్లులు త్వరగా వచ్చేలా చూడాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# వర్షానికి నష్టపోయిన ధర్మవరం చేనేతల్ని ఆదుకోండి

**జిల్లా కలెక్టర్‌కు పరిటాల శ్రీరామ్ విజ్ఞప్తి..**

పుట్టపర్తి. మేజర్ న్యూస్: ధర్మవరం ప్రాంతంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నష్టపోయిన చేనేతలను ఆదుకోవాలని నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త పరిటాల శ్రీరామ్ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ సమస్యల మీద పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ టిఎస్ చేతన్ ను కలిశారు. వర్షాల వలన జరుగుతున్న నష్టం గురించి కలెక్టర్ కు వివరించారు. ధర్మవరం పట్టణంలో గత 7 రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ధర్మవరం పట్టణంలోని పలు కాలనీలలోకి నీరు చేరిందన్నారు. చేనేత కుటుంబాల ఇళ్లలోకి నీరు వచ్చి మగ్గాల్లోకి వర్షపునీరు చేరి చీరల తయారీకి వాడే వార్పు, సప్పూరి, జరీ పూర్తిగా దెబ్బతిందన్నారు. ఇందులో ఏ ఒక్కటి కూడా ఉపయోగించుకోలేని పరిస్థితి వచ్చిం దన్నారు. ఇందిరమ్మ కాలనీ, సత్యసాయి నగర్ లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉందన్నారు. చీర తయారీకి వినియోగించే ముడిసరుకులతో పాటు నిత్యావసర సరుకులు కూడా పూర్తిగా నీట మునిగి కనీసం వండుకోవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ కు శ్రీరామ్ తెలియజేశారు చేనేత కుటుంబాలు దీనస్థితి గుర్తించి ప్రభుత్వం నుంచి వర్షాకాల భృతితో పాటు నిత్యావసర సరుకులు అందించాలని విజ్ఞప్తి చేశారు. చేనేతలు నష్టపోయిన ఫోటోలు కూడా కలెక్టర్ కు అందజేశారు. మరోవైపు ముదిగుబ్బ, తలుపుల మండలాల పరిధిలోని మద్దిలేరు వంతెన ఐదేళ్ల క్రితం పూర్తిగా దెబ్బతిన్నప్ప



టికి శాశ్వత వంతెన నిర్మాణం చేపట్టలేదన్నారు. ఈ వంతెనపై ప్రతి నిత్యం వేలాది మంది భయభయంగా ప్రయాణిస్తున్నారన్నారు. నల్లమాడ నుంచి పులివెందుల, తలుపుల వైపు, అలాగే కదిరి నుంచి మల్లేపల్లి ఆర్టీసీ బస్సు సర్వీస్ ఈ మార్గంలోనే నడుస్తున్నాయని వివరించారు. లో లెవెల్ వంతెన కావడంతో వర్షాకాలంలో మద్దిలేరు వాగు ప్రవహిస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయన్నారు. వర్షం కారణంగా ముదిగుబ్బ, తలుపుల మండలాలలో 25 గ్రామాల ప్రజలు మరో 10 కిలోమీటర్లు చుట్టేసుకుని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. 2021లో నివార్ తుఫాన్ సమయంలో అధిక వర్షాలతో వంతెన పూర్తిగా కొట్టుకుపోయిందన్నారు. ఇప్పటివరకు తాత్కాలికంగా మట్టి, రాళ్లు, సిమెంట్ పైపులతో మరమ్మతులు చేసినా, ప్రతిసారి వరదలతో మళ్లీ మళ్లీ దెబ్బతింటూనే ఉందని కలెక్టర్ కు వివరించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మద్దిలేరు వాగు మళ్లీ ప్రవహిస్తే వంతెన కొట్టుకుపోయే ప్రమాదం ఉందని, ఆ వంతెనను తాత్కాలికంగా మట్టి, రాళ్లు తో మరమత్తులు చేయాలన్నారు. వర్షాలు తగ్గిన తర్వాత శాశ్వత పరిష్కారానికి నిధులు మంజూరు చేసి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. శ్రీరామ్ చెప్పిన అంశాల మీద కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వెంటనే సంబంధిత అధికారుల ద్వారా నివేదికలు తెప్పించుకుంటానన్నారు. చేనేతలకు పరిహారం వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు.



## పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో విజయంపై తెదేపా శ్రేణుల సంబరాలు

అమరాపురం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణంలో గురువారం నిర్వహించిన పులివెందల ఒంటిమిట్టె జరిగిన ఉప ఎన్నికల్లో రెండు జెడ్పిటిసి ఎన్నికలు విజయం సాధించడంతో మండల కన్వీనర్ కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ సమక్షంలో తెదేపా పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ ఆవరణము వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో టపాసులు కాల్చి సంబరాలు చేసుకున్నారు తెదేపా శ్రేణులు. తెలుగుదేశం పార్టీ నాయకులు జై జై చంద్రబాబు నాయుడు జై నారా లోకేష్ బాబు, జై జి టి ఎస్, జై ఎం ఎస్ ఆర్ అని నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం నియంతృత్వంలో ఉన్న పులివెందల ప్రాంతం ప్రజలకు నాలుగు దశాబ్దాల తర్వాత స్వేచ్ఛగా ఓటు వేసుకుని స్వాతంత్రం పులివెందల ఒంటిమిట్ట, ఉప ఎన్నికల సందర్భంగా మండల కన్య కృష్ణమూర్తి సింగల్ విండో అధ్యక్షుడు గణేష్ పేర్కొన్నారు పులివెందుల జెడ్పిటిసి ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడం పట్ల టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు కేఎన్ఎం శివకుమార్ యాదవ్, సింగల్ విండో డైరెక్టర్ దాదా పీర్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు జయకుమార్, ప్రధాన కార్యదర్శి నాగరాజ్ క్లస్టర్ కో కన్వీనర్ నవీన్ కుమార్, చెన్నప్ప, డీలర్ సంఘం అధ్యక్షుడు తిప్పేస్వామి, ఉపాధ్యక్షుడు రాయుడు, మాజీ సర్పంచులు శకునప్ప, హనుమంతరాయుడు, తమరాయప్ప, నాగరాజు, శ్రీనివాసు, మాజీ సర్పంచ్ పాండురంగప్ప, చెరువు కట్ట సంఘం అధ్యక్షులు గురు సిద్ధప్ప, వలస తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చంద్రశేఖర్ గుప్తా, విరుపాక్షి, చిట్టి నడుకు మాజీ డీలర్ నాగరాజు యాదవ్ తెదేపా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ సంబరంలో పాల్గొన్నారు.

## క్రీస్తు సువార్త ద్వారా అనేకులను నిత్య జీవం వైపు నడిపించాలి

**– జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశంలో ముఖ్య ప్రసంగికులు**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ప్రతి దైవ సేవకుడు క్రీస్తు సువార్త ద్వారా అనేకులను నిత్య జీవం వైపు నడిపించాలని ముఖ్య ప్రసంగికులు పిలుపునిచ్చారు. గురువారం అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో "62 వ సర్వసభ్య సమావేశము అనంతపురం రూరల్ మండలం ఏసు కృప మందిరంలో ఉ. 9:30గంటల నుండి పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు డివో ప్రాజెక్టు క్రైస్ట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీస్, పాస్టర్ ఆనందరాజు ప్రసంగిస్తూ ప్రతి క్రైస్తవుడు నిత్యజీవము పొందుటకు దేవుడు భూలోకమునకు మానవునిగా వచ్చారని తెలిపారు. యేసు క్రీస్తు ప్రభువును వెంబడించడమే నిత్య జీవము అన్నారు. మానవాళికి నిత్య జీవం ఇవ్వడానికి ఆయన వచ్చారని, పరిశుద్ధాత్మ దేవుడు నిత్యజీవం పొందుటకు సహాయము చేశారని తెలిపారు. తండ్రి చిత్తము జరిగించిన వానికి పరలోకములో గొప్ప బహుమానము ఉందని, ప్రతి దైవజనుడు ఈ ఘనత పొందాలని ఆయన బోధించారు. అనంతరం దైవ జనులందరూ దేశ, రాష్ట్ర ప్రజల కోసం ప్రార్థనలు చేశారు. ఓడిసి మండలంలో దేవుని పరిచర్య చేస్తూ రోడ్డు ప్రమాదంలో చనిపోయిన దేవసేవకుని కుటుంబానికి అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.30, వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులకు మెమెంటోలు అందజేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం సభ్యులందరికీ ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాస్టర్. పీ మార్కు , సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్ , జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే గ, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా , పాస్టర్.కె. లాబాన్ సుధాకర్ , పాస్టర్. విజయ్ సింహ , పాస్టర్ చార్లెస్ నాయక్ , పాస్టర్ గిద్యోను , పాస్టర్ చల్లా కిషోర్ చౌదరి ,గౌరవ సలహాదారులు బిషప్ వాసు, అనిల్ కాంత్, పాస్టర్ వై పి .బాబు, పాస్టర్ గిద్యోను , పాస్టర్ చల్లా కిషోర్ చౌదరి పాల్గొన్నారు.



# సంబరాలు చేసుకున్న తెలుగు తమ్ముళ్లు

నల్లమాడ, మేజర్ న్యూస్ : పులివెందుల నియోజకవర్గంలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసి ఎన్నికలలో జరిగిన తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం పై సందర్భంగా గురువారం తెలుగు దేశం మండల నాయకులు స్వీట్లు తినిపించుకుంటూ ,టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగభూషణం నాయుడు, నాయకులు మాట్లాడుతూ ప్రజా స్వామ్యం పద్ధతిలో ఎన్నికలు జరిగాయని, అందులో భాగంగానే దశాబ్దాల కాలంగా నామినేషన్ పులివెందుల వేయాలం టే భయపడే వారని ప్రస్తు తం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనం తరం ప్రజలు స్వేచ్ఛగా ముందుకు వచ్చి ఓట్లు వేసి గెలిపించారని తెలిపారు. గతంలోవైఎస్ఆర్సిపి నాయకులు నియోజక వర్గపు నాయకులు ప్రజలను భయపెట్టి ఏకగ్రీవాలు చేసేవారని అలా కాకుండా ప్రజా స్వామ్యబద్ధంగా ఓట్లు వేసి స్వేచ్ఛాయితంగా ఎన్నికల నిర్వహించారు. నేడు పులివెందులలో తెలు గుదేశం పార్టీ విజయకేతనం ఎగర వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందన దానికి నిదర్శనం మాత్రమే రాష్ట్రం అభి వృద్ధిలో



దూసుకెళుతుందని, కూటమి ప్రభుత్వం చిరకాలం కలిసి ఉండాలని ఈ అవకాశం ఇచ్చిన తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేసుకున్నానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ నాగే నాయక్, మాజీ డైరెక్టర్ కొండ్రు వారి పల్లి నరసింహులు, వేమ న్న నాయుడు, కొండ్రెడ్డి బయారెడ్డి, పుట్ల రవీంద్ర, కే. చిన్నారెడ్డి, నరసపు గంగరాజు, డి. బాలిరెడ్డి, నారా యణ నాయక్ ,రవీంద్ర నాయక్, నరసిం హులు, పి. ప్రకాష్, పొరకల అభి, పూల రామయ్యా, రామచంద్ర, బాబావలి , ఎం రామ్మోహన్, సాయి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### 20లోగా పనులు ప్రారంభించాలి..

# లేదంటే కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి

**– అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన**

**– అనంతపురం– తగరకుంట వయా తోపుదుర్తి రోడ్డును పరిశీలించిన ఎమ్మెల్యే సునీత**

రాప్తాడు మేజర్ న్యూస్ : ఈనెల 20వ తేదిలోగా అనంతపురం–తగరకుంట వయా తోపుదుర్తి మార్గంలో రోడ్డు పనులు ప్రారంభించాలని.. లేదంటే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. ఆమె గురువారం రోజు అనంతపురం నుంచి బి.యాలేరు మార్గంలో తోపుదుర్తి, తగగరకుంట వరకు ఉన్న రోడ్డును పరిశీలించారు. అనంతపురం నుంచి తగరకుంట రోడ్డులో బి యాలేరు గ్రామ సమీపంలో 14.2 కిలోమీటర్లు నుంచి 39కిలోమీటర్లు వరకు రోడ్డు ఎంత అధ్వాన్నంగా ఉందో అందరికీ తెలుసునని ఈసందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. సుమారు 25కిలోమీటర్లు రోడ్డు నిర్మాణానికి 2021లో ప్రారంభించి 2023లో పూర్తి చేసేవిధంగా పనులు చేపట్టాల్సి ఉంది. కానీ అప్పటి ఎమ్మెల్యే తోపు ప్రకాష్ రెడ్డితో పాటు ఆయన సోదరులకు కప్పం కట్టాలంటూ కాంట్రాక్టర్లను బెదిరించడంతో వారు పారిపోయారన్నారు. ముడుపులు చెల్లించలేక అప్పటికే ముగ్గురు కాంట్రాక్టర్లు మారారు కానీ.. పనులు మాత్రం పూర్తి కాలేదన్నారు.



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులు ప్రారంభించమని ఎస్.ఈ కి చెప్పినా ఇంకా పనులు ప్రారంభించకపోవడంపై ఎమ్మెల్యే సునీత అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. గత ప్రభుత్వంలో లాగా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఈనెల 20వ తేదిలోగా పనులు ప్రారంభించి.. గడువు కంటే ముందే పనులు పూర్తి చేయాలన్నారు. అలా చేయని పక్షంలో కాంట్రాక్టర్లను బ్లాక్ లీస్ట్ లో పెట్టేందుకు కూడా వెనుకాడవద్దన్నారు.

# అనంతపురం అర్బన్ డీఎస్పీకు విశిష్ట సేవా పథకం

### డీఎస్పీని అభినందించిన జిల్లా ఎస్. పి.జగదీష్

అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ అధికారులు, సిబ్బంది చేస్తున్న అంకితబావంతో కూడిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మక విశిష్ట సేవా పతకాన్నిఅనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావుకు ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి.జగదీష్, డీఎస్పీని ప్రత్యేకంగా అభినందించారు. వల్లూరి శ్రీనివాసరావు1989 వ సంవత్సరంలో పోలీస్ శాఖలో ఎస్సైగా ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004 లో సి.ఐ గా... 2014 లో డీఎస్పీగా పదోన్నతి పొందారు. ఆతర్వాత నూజివీడు, కందకూరు, చీరాల, విజయవాడ ఈస్ట్ ప్రాంతాలలో పని



చేశారు. తాజాగా అనంతపురం డీఎస్పీగా విధులు నిర్వర్తించి ఉన్నతాధికారుల ప్రశంశలు పొందారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించినందుకు తన సర్వీస్ లో చాలా రివార్డులను ఉన్నతాధికారుల నుండి అందుకున్నారు. ఏపి సేవా పతకం, ఏపి ఉత్తమ సేవా పతకం, ఏపి మహోన్నత సేవా పతకం, అతి ఉత్కృష్ట సేవా పతకాలు ఇదివరకే అందుకున్న డీఎస్పీ తాజాగా పతకానికి ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని జిల్లా ఎస్పీ కొనియాడారు.

## పులివెందులలో టీడీపీ జడ్పీటీసి అభ్యర్థి విజయం

**– తెలుగు తమ్ముళ్ల సంబరాలు**



తనకల్లు, మేజర్ న్యూస్ : వైఎస్ కుటుంబానికి కంచు కోటగా నిలిచిన పులివెందులలో తెలు గుదేశం పార్టీ జడ్పీటిసి అభ్యర్థి లతా రెడ్డి ఘన విజయం సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు గురువారం తనకల్లు, కొక్కంటి క్రాస్ లలో టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సోంపాలెం నాగ భూషణ, వెంకట రమణ శంకరప్ప, పులగంటి నరసింహులు, శ్రీనివాసులు, పులి మహేష్, షబ్బీర్, క్రిష్ణ నాయక్, చంద్రారెడ్డి, సూరి, నాగభూషణం, రామాంజనేయులు, కిష్టన్న, సాంబ, రంజిత్ నాయక్ పాల్గొన్నారు.

## జిల్లాకు చేరిన ఎరువులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని రైల్వే వేగన్లుకు చేరుకున్న వివిధ కంపెనీల ఎరువులను ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్కో కంపెనీకి చెందిన డీఏపీ 1200 మెట్రిక్ టన్నులు, 20:20:0:13 ఎరువు 750 మెట్రిక్ టన్నులు వచ్చిందని, ఇందులో ప్రైవేట్ డీలర్లకు డిఏపి 600 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ కు 600 మెట్రిక్ టన్నులు, 20:20:0:13 ఎరువు ప్రైవేట్ లీడర్లకు 350 మెట్రిక్ టన్నులు, మార్క్ ఫెడ్ కు 400 మెట్రిక్ టన్నులు సరఫరా చేయనున్నట్లు తెలిపారు.



## ఎమ్మెల్యే బాలకృష్ణ సన్మానించిన టిడిపి సీనియర్ నాయకులు

చిలమత్తూరు, మేజర్ న్యూస్ :హిందూపురం నియో జకవర్గ ఎమ్మెల్యే బాలకృష్ణ గురువారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థా పనలు చేయడానికి, నేడు 79 వ స్వతంత్ర దినోత్సవ కార్యక్రమం పాల్గొనేందుకు, ఆంధ్ర ప్రదేశ్ మహిళలుకు ఉచిత బస్సు కార్య క్రమాలను ప్రారంభి చాడానికి విచ్చేశారు. ఎమ్మెల్యే రాక సంద ర్భంగా హిందూపురం లెజెండ్, పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ ను టో ల్గెట్ వద్ద మర్యాద పూర్వకంగా టీడీపీ సీనియర్ నాయకుడు లక్ష్మి నారాయణ యాదవ్, అతని కుమారుడు ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు.

## సమాచారం అడిగితే అక్రిడేషన్ కార్డు చూపమన్న అధికారి

### - అవాక్కైన పాత్రికేయులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : సమాచారం అడిగిన విలేకరిని అక్రిడేషన్ చూపితేనే సమాచారం ఇస్తానని కొత్త సాంప్రదాయానికి శ్రీకారం చుట్టడంతో అవాక్కైన విలేకరులు గురువారం మండల కేంద్రం లోని ఔషధ దుకాణా లను తనిఖీ చేసిన అధికారిని సంబంధిత తనిఖీ వివరాలు తెలియ జేయాలంటూ ఓ విలేఖరి ఫోన్లో సంప్రదించగా, విలేఖరికి సంబంధించిన అక్రిడేషన్ కార్డు తనకు పంపిన పరిశీలించి సమాచారం ఇస్తానని తెలపడంతో ఆ విలేఖరి అవాక్కయ్యాడు. ప్రజలకు సమాచారం తెలియజేయాలని ఆలోచనతో స్థానిక విలేకరులు అధికారులకు వారి కార్యక్ర మాలు, తనిఖీలు, పర్యటనల సమా చారం కోరడం జరుగు తుంది. ఏ అధికారి అక్రిడేషన్ కార్డు చూపితేనే సమాచారం తెలుపుతానని కోరరు. సాధారణ సమాచా రాన్ని ఇటువంటి వారు అడిగిన నిర్భయంగా అందివ్వడం జరుగుతుంది. సమా జానికి, ప్రజలకు ఇబ్బందులు కలిగించే సమాచారాన్ని అధికారులు గోప్యంగా ఉంచడం సాధారణం. ఎవరైనా విలేకరినని సమాచారం అడిగిన తెలియజేయడం సాధారణంగా జరుగు తుంది. కాగా గురు వారం ఔషధ దుకాణాలను తనిఖీ చేసిన ఔషధ నియం త్రణ అధికారి ఇందుకు విరుద్ధంగా అక్రిడేషన్ కార్డు చూపుతేనే సమాచారం ఇస్తానే తెలపడం నూతన సాంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్లు ఉందని తోటి విలేకరులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

## లక్ష మామిడి మొక్కలు నాటడమే మా లక్ష్యం

### - కుసుమగిరి సీఈఓ నరసింహమూర్తి




కుందుర్పి, మేజర్ న్యూస్ : లక్ష మామిడి మొక్కలు నాటడమే తమ లక్ష్యమని కుసుమగిరి ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ తరుపున సీఈవో పేర్కొన్నారు. మొదటి విడతగా పదివేల మొక్కలను 36మంది రైతులకు 160ఎకరాలలో మొక్కలు చేయడం జరిగింది. సంస్థ తరపున గురువారం మండల పరిధిలోని తెనగల్లు పంచాయతీలో గొల్ల చిక్కన్న రైతు పొలంలో మామిడి మొక్కలు నాటిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ట్స్ కాలేజ్ రిటైర్డ్ ప్రిన్సిపల్ ఎన్ రంగస్వామి, తెనగల్లు గ్రామ సర్పంచ్ వరలక్ష్మి వెంకటేష్ లు పాల్గొన్నారు. పరిస్థితులు కనుగుణంగా రైతులందరూ పండ్ల మొక్కలను పెంచుకోవడం చాలా అవసరమని అందుకోసం తమ సంస్థ పరిధిలో ఆర్థిక చేయుత కూడా అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కుసుమగిరి కంపెనీ సీఈవో డి ఎం నరసింహమూర్తి, సిబ్బంది నాగభూషణం, లోకేష్, హనుమప్ప మరియు రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శిగా పి. నారాయణస్వామి

**- జిల్లా సహాయ కార్యదర్శులుగా సి. మల్లికార్జున, జె. రాజారెడ్డి**

**- సిపిఐ అనంత జిల్లా 25వ మహాసభల్లో ఏకగ్రీవంగా ఎన్నిక**

**- 9 మందితో జిల్లా కార్యదర్శివర్గం, 25 మందితో జిల్లా కార్యవర్గం, 75 మందితో జిల్లా కౌన్సిల్ సభ్యుల ఎన్నిక**







అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : సిపిఐ అనంతపురం జిల్లా నూతన ప్రధాన కార్యదర్శిగా పి, నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శులుగా సి. మల్లికార్జున, జె. రాజారెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నెల 13న అనంతపురం నగరంలోని కనకదాస్ కళ్యాణ మండపంలో 25వ జిల్లా మహాసభల ప్రతినిధుల సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, అక్కినేని వనజ ఆధ్వర్యంలో సిపిఐ అనంతపురం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కమిటీలో జిల్లా కార్యదర్శి, సహాయ కార్యదర్శిల ఎన్నికతో పాటు 9 మంది సభ్యులతో జిల్లా కార్యదర్శి వర్గం, 25 మందితో జిల్లా కార్యవర్గం, 75 మందితో జిల్లా కౌన్సిల్ సభ్యులతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి మాట్లాడుతూ సిపిఐ అనంతపురం జిల్లా 25వ మహాసభల్లో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ విధానాలు, ఎన్నికల హామీలు, ప్రజా సమస్యలు, పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి, అనంతపురం సమగ్ర అభివృద్ధి, యువత ఉపాధి అవకాశాలు కల్పన, ఉద్యోగ, కార్మిక, రైతుల సమస్యలపై అనేక తీర్మానాలు చేసినట్లు తెలిపారు. మహా సభల్లో తీర్మానించిన సమస్యల పరిష్కారం కోసం వచ్చే మూడేళ్ల కాలంలో సిపిఐ జిల్లా నూతన కమిటీ ఆధ్వర్యంలో పోరాటాలు చేపడతామని నారాయణస్వామి తెలియజేశారు.